




# విజయభాను

విశాఖపట్నం, శనివారం 03-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 1జ41 పేజీలు : 8 వెల : 1 రూపాయి







### జాతీయ పండగగా

## సమ్మక్క, సారలమ్మ పండుగ!

**సమ్మక్క, సారలమ్మ సేవలో ఉపరాష్ట్రపతి .. బెల్లంతో తులాభారం**
**అసూయాపరుల బుద్ధి మార్చాలని కోరుకున్నా..**
**కుంభమేళాకు 200 నుంచి 300 ఎకరాల సేకరణ!**
**వనదేవతలను దర్శించుకున్న సీఎం కేసీఆర్**

మేడారం: ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈరోజు మేడారంలోని సమ్మక్క, సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా మేడారంలో భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఉపరాష్ట్రపతి వెంట తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి తదితరులు ఉన్నారు.





*సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్న కేసీఆర్*
*వారి బుద్ధి మార్చాలని కోరుకున్నా..*
*కుంభమేళాకు 200 నుంచి 300 ఎకరాల సేకరణ!*

మేడారంలోని సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న కేసీఆర్‌కు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్ గద్దెల వద్దకు చేరుకుని అమ్మవార్లకు తరువాయి 2లో

### బడ్జెట్‌లో ఏపీపై ఎందుకు

## చిన్నచూపు



- పరిపాలన నచ్చకపోతే ప్రజలు తిరస్కరిస్తారు
- తెదేపా సమన్వయ కమిటీ సమావేశం
- కేంద్ర బడ్జెట్ దారుణంగా ఉంది
- సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి: పరిపాలన బాగోలేకపోతే ఏ ప్రభుత్వాన్నీ ప్రజలు ఉపేక్షించరనడానికి రాజస్థాన్ ఉపఎన్నికలే ఉదాహరణ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. తన నివాసంలోని ప్రజాదర్బారు హాలులో నిర్వహించిన తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయమే ప్రధానాంశంగా ఈ సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర విభజన నాటి పరిస్థితులను నేతలకు చంద్రబాబు గుర్తు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసింది కాబట్టే తరువాయి 2లో

### కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ: రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాల్లో పారదర్శకత తీసుకొచ్చేందుకు ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎలక్టోరల్ బాండ్లను సవాల్ చేస్తూ సీపీఎం నేత సీతారాం ఏచూరి సుప్రీంకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సర్వోన్నత ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్, డీవై చంద్రచూడ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఎన్నికల బాండ్లపై కేంద్రాన్ని వివరణ కోరింది.

రాజకీయ పార్టీలకు విరాళాలు, వాటి వినియోగంపై తరువాయి 2లో



## ఇక తెగదెంపులే

- పోరాటానికి సమయం ఆసన్నమైంది..
- సీఎంను ఎవరూ తక్కువ అంచనా వేయొద్దు
- మరోసారి ప్రత్యేక హోదాకోసం పోరాటం
- టీడీపీ ఎంపీ టీజీ వెంకటేష్

న్యూఢిల్లీ: బీజేపీపై టీడీపీ ఎంపీ టీజీ వెంకటేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్రంలో బీజేపీకి సొంతంగా మెజార్టీ ఉందన్న పొగరుతో ఇలా వ్యవహరిస్తోందని విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును ఎవరూ తక్కువ అంచనా వేయొద్దన్నారు. బీజేపీపై టీడీపీ అంచెలంచెలుగా పోరాటం చేస్తుందని... పోరాటాల్లో చివరి అస్త్రంగా తెగదెంపులు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇన్నాళ్లు స్నేహంగా ఉన్నామని తెలిపారు. ఆదివారం జరుగనున్న పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం తమ కార్యాచరణను చంద్రబాబు ప్రకటిస్తారని తరువాయి 2లో



## కాస్‌గంజ్ అల్లర్లపై అట్టుడికిన రాజ్యసభ

న్యూఢిల్లీ: ఉత్తర ప్రదేశ్‌లోని కాస్‌గంజ్‌లో చెలరేగిన అల్లర్లపై రాజ్యసభ అట్టుడికింది. శుక్రవారం సభ ప్రారంభం కాగానే సమాజ్‌వాదీ పార్టీ సభ్యులు పెద్దఎత్తున నిరసన తెలపడంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో డిప్యూటీ చైర్మన్ కురియన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. ఆమ్‌ఆద్మీ పార్టీనుంచి కొత్తగా ఎన్నికైన సభ్యుల సైతం ఇవాళ వెల్‌లోకి దూసుకొచ్చి ఆందోళన తెలిపారు. దేశరాజధానిలో చేపట్టిన సీలింగ్ డ్రైవ్‌పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు సైతం వెల్‌లో నిలబడి ప్లకార్డుతో నిరసన తెలిపారు. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా జరిగిన తిరంగా యాత్రలో ఘర్షణలు చెలరేగిన సంగతి తెలిసిందే. చందన్ గుప్తా అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోవడంతో హింస చెలరేగింది. కాస్‌గంజ్ అల్లర్లపై ప్రస్తుతం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నారు.

### రాష్ట్ర జీఎస్‌డీపీలో సగం హైదరాబాద్‌దే



వార్త 2లో..






## వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఆరోగ్య బీమా



**ఇది నగదు రహిత పథకం**
**ఆయుష్మాన్ భారత్ కింద రెండు పథకాలు**
**కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ**

దిల్లీ: బడ్జెట్‌లో ప్రకటించిన ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ ఆరోగ్య బీమా పథకాన్ని వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమలు చేస్తామని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య బీమా అమలుకు సంబంధించిన విషయాలు వెల్లడించారు. ఈ పథకం రాష్ట్రాల్లోని పలు ఆసుపత్రులు, ఎంపిక చేసిన ప్రైవేటు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. ఇది నగదు రహిత పథకమని ఆయన పేర్కొన్నారు. ట్రస్టు నమూనాలో నడపాలా? బీమా నమూనాలో నిర్వహించాలా అనేది పరిశీలిస్తున్నామని, పథకం తీరు తెన్నులపై పూర్తి స్థాయిలో తరువాయి 2లో

### ఎన్నారైలు ఏపీకి

## అంబాసిడర్లుగా మారాలి

**ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్**

సియోటెల్: ఎన్నారైలు ఆంధ్రప్రదేశ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఎన్నారై తెదేపా నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. గడిచిన మూడు ఏళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గ్రామీణాభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, ఎల్‌ఈడీ లైట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పంచాయతీ రాజ్ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఫ్రాంక్లిన్, ఎఎన్ఎస్ఆర్, కాన్డ్యుయెంట్, జోహో లాంటి కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఎన్ఆర్ఐలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇస్తామని.. దీనికి అందరూ సహకరించాలని లోకేశ్ కోరారు.

## జైగౌడ అధికార ప్రతినిధిగా వీరబాబు

రావులపాలెం : జైగౌడ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మట్ట వీరబాబు గౌడను నియమించటం పట్ల కొత్తపేట నియోజక వర్గ గౌడ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వీరబాబు గౌడ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జైగౌడ సంఘాలను బలోపేతం చేసుకుంటూ, జిల్లా స్థాయి కమిటీలు వేసి గౌడ సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే ప్రభుత్వం గీత కార్మికుల అభివృద్ధికి 100 కోట్లు కేటాయించి రుణాలు మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అలాగే ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ వెయ్యినుండి 5వేలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రసాద్, బడుగు రామకృష్ణ గౌడ్, మట్ట ప్రసాద్, అంగర ఏడుకొండలు, చిటికెన సత్యనారాయణ, వంకా రామకృష్ణ, మట్టా వీరవెంకట సత్యనారాయణ, పరమట నాగేశ్వర్రావు, మానే గోవిందు, గూడాల నాగేంద్ర, వాకా గోవింద రాజు, ఉర్రింకల త్రిమూర్తులు, అత్తిలి వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## చేపలు వేయటానికి అనుమతి ఇప్పించాలి



ఆలమూరు : మండల పరిధి చింతలూరు గ్రామంలో వున్న ఊరచెరువును అభివృద్ధిచేసి చేపలు పెంచుకుని జీవించడానికి ప్రభుత్వం తరపున జిల్లా పంచాయితీ అధికారి వారు, మత్స్యశాఖ అధికారి వార్లు పూర్వము నుండి ఆలమూరు మత్స్యకారుల సొసైటీకి లీజకు యిచ్చియున్నారు. కొన్నేళ్లుగా చింతలూరు పంచాయితీకి లీజులు చెల్లించి, 150 మంది సభ్యులు చెరువుపై జీవనాధారంతో జీవించుచున్నాము. ఈ క్రమంలో ప్రస్తుతం కూడా డివిజనల్ పంచాయితీ అధికారి వారు యిచ్చిన ఆర్డరు ప్రకారం పంచాయితీ వారికి రూ. 86వేలు చలానాగా చెల్లించి, చెరువులో చేపవిత్తనం వేయుచుండగా చింతలూరు గ్రామపంచాయితీ సర్పంచ్ తన అనుచరులతో ఆపుచేస్తున్నారని, దీంతో మేము చెరువు ఫలసాయం రాకుండా సుమారు 2 సం॥లు నుండి ఈ రకంగా ఆపుచేస్తున్నారని దీంతో 150 కుటుంబాల వార్లము జీవనాధారం కోల్పోతున్నా మని ఆలమూరు శ్రీరామ మత్స్యకార సహకార సంఘం కార్యదర్శి లంకే ధనకృష్ణ వాపోతున్నారు. ఈ మేరకు శుక్రవారం సదరు చెరువులు చేపవిత్తనం వేయడానికి అనుమతి కోరుతూ ఎంపిడిఓ నాతి బుజ్జికి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జి రాజుకి, తహశీల్దార్ కె.పద్మావతికి వినతిపత్రం అందజేసారు.

## వెలవెలపోతున్న ఫించన్లు పంపిణీ కేంద్రం

ఆలమూరు : మండల పరిధిలోని పంచాయితీ కార్యాలయాల వద్ద ప్రతినెల 1వతేదీ నుండి అందించే సామాజిక భద్రతా ఫించన్లు పంపిణీ కేంద్రాలు వద్ద ఈ నెల ఫించనుదార్లు లేక వెలవెలబోతున్నాయి. మండల పరిధి గ్రామాలలో అన్నిరకాల ఫించన్లు 6,898 మంది వుండగా రెండవరోజు శుక్రవారం 4239 మందికి ఫించన్లు అందజేసి 61.45% పూర్తిచేసినట్లు ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు తెలిపారు. ఆయా పంచాయితీ కార్యాలయాల వద్ద ఉదయం 8 గం.ల నుండి లబ్దిదారులు ఫించన్లు అందజేయటం ప్రక్రియ సిబ్బంది నిర్వహిస్తుండగా, ప్రస్తుతం సాంకేతికంగా ఏమీ ఇబ్బందులు లేకపోవడంతో ఉన్న ఫించనుదార్లుకు త్వరిత గతిని అందించడంతో ఫించనుదార్లు తక్కువగా వుంటున్నారు. అయితే దీనికి కారణం రెండు రోజులు తరువాత వెళితే ఖాళీగా వుంటుందని అప్పుడు వెళ్ళవచ్చులే అని కొందరు రాకపోవడం జరగుతుందని తెలుస్తోంది. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు 3వతేదీకి ఫించన్లు పంపిణీ పూర్తిచేయాలని, కనుక ఫించన్లు తీసుకోకుండా వున్నవారు శనివారం తీసుకోవాలని కార్యదర్శులు, ఫించన్లు పంపిణీ సిబ్బంది కోరుతున్నారు.

## స్టీల్ ప్లాంట్ ఎన్నికల్లో గట్టి పోలీస్ బందోబస్తు

### -సౌత్ సబ్‌డివిజన్ ఏసీపి రామ్మోహన్‌రావు



గాజువాక: విశాఖ ఉక్కు కర్మాగారంలో సోమవారం జరుగు యూనియన్ ఎన్నికల నేపథ్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంమైనదని సౌత్ సబ్‌డివిజన్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు తెలిపారు. శుక్రవారం ఉక్కులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉక్కు ఎన్నికలనేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆష్కారం లేకుండా గట్టి పోలీస్ బందోబస్తును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పోలీస్ యాక్ట్ సెక్షన్ 30అమలలో ఉందని అన్నారు. ఎన్నికలరోజైన సోమవారం 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. స్టీల్ ప్లాంట్ సి.ఐ. ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 300మంది పోలీస్ కానిస్టేబుల్‌లు, 100మంది సి.ఐ.ఎస్.ఎఫ్, మరో 100మంది హోమ్‌గార్డ్స్ ఎన్నికల శాంతి భద్రతలకోసం విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సంధర్బంగా ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్టీల్ ప్లాంట్ సి.ఐ. కె.సత్యన్నారాయణ, ఎస్.ఐ రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలు ప్రశంసనీయం

### - కలెక్టర్ కార్తికేయ మిశ్రా

## పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం

కాకినాడ : జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పినిచేసి పదవీ విరమణ చేసిన అధికారులు.. .ఉద్యోగుల సేవలు ప్రసంశనీయమని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో అధికారులను, ఉద్యోగులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పదవీ విరమణ షష్టి పూర్తివంటిదన్నారు. ప్రజా సేవలో ప్రభుత్వం కోసం కష్టపడి విధులు నిర్వహించారన్నారు .కంప్యూటర్, టివి, సెల్ ఫోన్ వంటి ప్రసార మాధ్యమాలు లేని కాలంలో పనిచేసినవారన్నారు. సేటి ఉద్యోగులువీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పదవీ విరమణచేసిన ఉద్యోగులు శేషజీవితం కుటుంబసభ్యులతో ఆనందంగా గడపి, దైవచింతనతో జీవించాలన్నారు. ప్రభుత్వం నుండి రావలసిన ఫించను, గ్రాట్యుటీ, ఇతర బెనిఫిట్‌లు అన్నీ ఆయాశాఖాధికారులు వెంటనే చెల్లించాలని సూచించారు. వచ్చేనెల నుండి జిల్లాలో పదవి విరమణ చేయనున్న వారికి ఫించన్, గ్రాట్యుటీ వంటివి పదవి విరమణ రోజునే చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్-2 జె.రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లాలో రెవిన్యూ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించి పదవివిరమణ చేసిన యు.సి.జి నాగేశ్వరరావు అంకితభావంతో సేవలు అందించారన్నారు. చిత్తా శుద్ధితో పని చేసే ప్రతీ ఒక్కరికీ గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎపిడి యస్.మల్లిబాబు,డ్వామా పిడి.జి. రాజకుమారి, జిల్లా పరిషత్ సిఇఓ.ఆర్ గోవిందరావు, బిసి. కార్పొరేషన్ ఇడి. యం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నిందితునికి జైలు శిక్ష

రావులపాలెం : స్థానిక మహేంద్ర హొటల్‌లో చోరీ చేసిన నిందితునికి శుక్రవారం జైలు శిక్ష విధించినట్లు ఏఎస్సై ఆర్‌వి రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం నవంబరు 29న హొటల్‌లో క్యాష్ కౌంటరు నుండి నగదు దొంగిలించిన సంఘటనలో పట్టుబడిన కొత్తపేట మండలం పలివెల గ్రామానికి చెందిన కాశి కుమార్‌పై అప్పట్లో కేసు నమోదు కాగా శుక్రవారం కొత్తపేట మెజిస్ట్రేట్ ఎమ్. వెంకటేశ్వరరావు ఎదుట నిందితుడు నేరం అంగీకరించడంతో అతనికి రెండు నెలల 15 రోజులు జైలుశిక్ష 200 జరిమానా విధించినట్లు ఏఎస్సై తెలిపారు.

## ఘనంగా శ్రీరామ హోమం



శ్రీ నార్త్ షిర్డీ దేవాలయంలో ఆంజనేయస్వామి వారి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరామ హోమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం వేద పురోహితులు అవధాని చైతన్య శర్మ ఆధ్వర్యంలో జరిగింది.



ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా వైజాగ్ డిఫెన్స్ అకాడమీలో బియ్యం పంపిణీ, రక్తదానం చేసిన అకాడమీ విద్యార్థులు

## మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలంకు ఘనంగా సన్మానం



గాజువాక: ఎం.కె.ఎల్.ఆర్ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, శ్రీశ్రీశ్రీ సీతారామ ఉమారామలింగేశ్వరతీర్ధ మహొత్సవ సంధర్భంగాఇ కీ.శే. మద్ది కనకమ్మ, లక్ష్మయ్య ల జ్ఞాపకార్థం మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం దంపతులకు ఘనంగా సన్మానం చేసారు. శాలువ వేసి, పుష్పగుచ్చానిచ్చి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి, గాజువాక వర్తక సంఘం ప్రెసిడెంట్ తిప్పల చిన అప్పారావులు పాల్గొని మాట్లాడుతూ ప్రజాసేవలో తరించినవారికి సమాజంలో ఉన్నత స్థానం ఉంటుందని అన్నారు. అనంతరం పేదవారికి,వృద్దులకు, వికలాంగులకు చీరలు, దుప్పట్లును మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చేతులమీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎపి జిల్లా కోర్ట్, మెంటర్ ఆఫ్ టూరిజం పి.వి.నాయుడు, మాజీ జడ్జ్ కె.సంజీవరావు, హెచ్‌పిసియల్ హెచ్ఆర్ మేనేజర్ యు.ఎస్.శర్మ, విశాఖ అర్బన్ జిల్లా కార్యదర్శి జడ్జ్ రమణ, కాసారపు శివన్నాయుడు, ట్రస్ట్ చైర్మన్ మద్ది శంకరెడ్డి, వైస్ చైర్మన్ అనిల్‌శంకర్‌రెడ్డి, తుంపాల తాతారావు, సుజాత, అరుణ, కుమారి, లక్ష్మి, మంగ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి ఆద్వర్యంలో రెండుగంటల పాటు నిరసన

### ఆందోళకారులు అక్రమఅరెస్ట్‌లు

అనకాపల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలలో భాగంగా ఎఐటియసి ఆద్వర్యంలో స్థానిక కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించారు. ఆందోళన చేస్తున్న ఆందోళన కారులను పట్టణ ఎసై శ్రీనివాసరావు, అర్జున్ ఆద్వర్యంలో ఆందోళనకారులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.అనంతరం వారిని వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ నిరసనకార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎన్.భద్రం, జిల్లా కార్యదర్శి కోనలక్ష్మణలు మాట్లాడుతూ. కార్మికులకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని, అధిక ధరలు తగ్గించాలని, పిఆర్‌డిఐ బిల్లు ఉపసంహరణ, కార్మిక చట్టాల సవరణల, ,ఉపసంహరణ, నల్లధనం వెలికితీత, కాంట్రాక్టు కార్మికులందరిని పర్మినెంటు చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా,విభజన హామిలు అమలు, విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ ప్రకటించాలని ,జిఎస్టీ,నోట్లు రద్దు అమలు వల& వల నష్టనివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీరామదాసు అబ్బులు, పెంటకోట సత్యనారాయణ, చిన్ని, సుమన్, కె,గోవింద, సూర్యరావు, నాయుడు, నేస్తాలు, రామచంద్రరావు, సిహెచ్.రాము, జె.గోవింద్, గణేష్, కోరిబిల్లి శంకరరావు, నిమ్మకాలయ నర్సింహమూర్తి, సత్యనారాయణ, పిన్నింటి రాజు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## బడ్జెట్‌లో ఏపీపై ఎందుకు చిన్నచూపు

125ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ రాష్టంలో నామరూపాల్లేకుండా పోయిందని చంద్రబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో కేసీఆర్‌తో, ఏపీలో జగన్‌తో లాలూచీ పడి రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిందన్నారు. రెండు రాష్ట్రాల్లోనూ తెలుగుదేశం పార్టీని దెబ్బ తీసేందుకే రాష్ట్ర విభజనకు ప్రణాళికలు రచించిందని ఆరోపించారు. తాను మాత్రం రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు న్యాయం చేయాలని పట్టుబట్టినట్లు తెలిపారు. విభజన వల్ల అన్యాయం జరిగినా... కేంద్రంతో సంబంధాలు ఉంటేనే రాష్ట్రానికి ఉపయోగమని భావించి ఎన్నికల ముందు బీజేపీతో పొత్తు పెట్టుకున్నట్లు చంద్రబాబు వివరించారు. నిన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దారుణంగా ఉందని చంద్రబాబు అన్నారు. కర్ణాటక, ముంబై, అహ్మదాబాద్‌లకు బాగానే కేటాయింపులు చేసినప్పుడు ఏపీ పట్ల ఎందుకు చిన్నచూపు చూశారని ప్రశ్నించారు. ఇలాగైతే ప్రజల్లోకి ఎలా పోతాం అని పార్టీ ఎంపీలు, నేతలు అభిప్రాయపడ్డారని సీఎం తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సంబరాలు కూడా జరుపుకోలేని పరిస్థితుల్లో తాము ఉన్నామన్నారు.

ఈ సమావేశంలో పలువురు మంత్రులు స్పందిస్తూ.. రాష్ట్రానికి సంబంధించి హామీలన్నీ నెరవేర్చామనే భావనలో బీజేపీ వాళ్లు ఉన్నారని అన్నారు. అమిత్ షాతో జరిగిన సమావేశంలోనూ ఇదే విషయం వ్యక్తమైందని వారు ముఖ్యమంత్రికి స్పష్టం చేశారు.

***కేంద్ర బడ్జెట్‌పై తెదేపా తీవ్ర అసంతృప్తి***

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఎన్డీయే మిత్రపక్షం తెలుగుదేశం పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. బడ్జెట్‌పై అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో తెదేపాకు చెందిన మెజార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి న్యాయం జరిగేలా కేంద్రం వ్యవహరించలేదని పలువురు మంత్రులు ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి అన్యాయం జరిగిందనే విషయాన్ని కేంద్రానికి అర్థమయ్యేలా చెప్పాలని చంద్రబాబు నిర్ణయించారు. కొద్దిసేపటి క్రితమే ఆయన అందుబాటులో ఉన్న సీనియర్ మంత్రులు యనమల, దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులతో సమావేశమయ్యారు.

## ఇక తెగదెంపులే

టీజీ తెలిపారు. హోదా అడిగితే ప్రత్యేక ప్యాకేజీ అన్నారు కానీ దానిపై కూడా స్పష్టత లేదన్నారు. మరోసారి తాము ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తామని టీజీ అన్నారు. ఇప్పటికే నాలుగేళ్లు అయింది ఇక సహించేది లేదన్నారు. హామీలు అమలు చేసేది బీజేపీనే అని చెప్పడానికి తాము వెనకాడబోమని ఆయన వ్యాఖ్యానించారు. ఇక పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జీఎస్టీ అమలు చేసిన దేశాల్లో ప్రభుత్వాలు కూలిపోయాయని గుర్తుచేశారు.

గతంలో చంద్రబాబు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పారని... మళ్లీ ఆ రోజులు వస్తాయని ఎంపీ టీజీ ధీమా వ్యక్తం చేశారు. హోదా ఇస్తే బీజేపీతో కలుస్తామన్న జగన్ వ్యాఖ్యల వల్లే కేంద్రం నుంచి రాష్ట్రానికి సహకారం అందడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జగన్ పొలిటికల్ స్టేట్మెంట్స్ ఇవ్వకూడదని టీజీ వెంకటేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## జాతీయ పండగగా సమ్మక్క, సారలమ్మ పండుగ!

బంగారం సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. కేసీఆర్ రాక సందర్భంగా గద్దెల వద్ద భక్తుల ముడుపులు చెల్లించే ప్రక్రియను కాసేపు నిలిపివేశారు.

***వారి బుద్ధి మార్చాలని కోరుకున్నా..***

వచ్చే మేడారం జాతరను ప్రపంచం అబ్బురపడేలా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ మేడారంలో శాశ్వత ఏర్పాట్ల కోసం రూ.200 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. అమ్మవారి గద్దెల వద్ద సౌకర్యాల కోసం 200 నుంచి 300 ఎకరాలు సేకరిస్తామని తెలిపారు. కుంభమేళాకు ఇచ్చిన గుర్తింపును మేడారం జాతరకు కూడా కేంద్రం ఇవ్వాలని, దీన్ని జాతీయ పండగగా గుర్తించాలని కోరుతూ ప్రధానిని కలుస్తానని చెప్పారు. గతంలో తెలంగాణ రావాలని సమ్మక్క-సారలమ్మను మొక్కుకున్నానని, ఈ సారి ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రాజెక్టులు పూర్తి కావాలని మొక్కుకున్నాని అన్నారు. ప్రాజెక్టులకు అడ్డుపడేవారి దుర్బుద్ధి మార్చాలని, అవి పూర్తి చేసేలా దీవించాలని అమ్మవారిని వేడుకున్నానని వెల్లడించారు.

## కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

పారదర్శకత కోసం కేంద్రం ఎలక్టోరల్ బాండ్లను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆయా పార్టీలకు విరాళాలు ఇవ్వదల్చుకున్న దాతలు ఇకపై ఎస్బీఐ ద్వారా ఈ బాండ్లను కొనుగోలు చేయాలి. రూ.వెయ్యి నుంచి కోటి రూపాయల వరకు వివిధ పరిమాణాల్లో ఉండే ఎలక్టోరల్ బాండ్లను.. రాజకీయ పార్టీలు ఈసీకి సమర్పించిన బ్యాంకు ఖాతా ద్వారా సొమ్ముచేసుకోవాల్సి ఉంటుంది. వీటి ద్వారా ఏ పార్టీ ఎంత డబ్బు సంపాదించిందో ఎలక్షన్ కమిషన్ రిటర్న్సులో ప్రతి రాజకీయ పార్టీ నమోదు చేయాల్సి ఉంటుంది.

## వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఆరోగ్య బీమా

కసరత్తు చేశాక వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకొస్తామని జైట్లీ వెల్లడించారు. పేదల కోసం ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. 10కోట్ల కుటుంబాలకు దీని వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఆయుష్మాన్ భారత్ కింద రెండు పథకాలను ప్రకటించారు. జాతీయ ఆరోగ్య పరిరక్షణ పథకం కింద చికిత్స పొందడానికి చేరిన కుటుంబానికి రూ.5లక్షల వరకూ కవరేజీ లభిస్తుంది. 50కోట్ల మంది లబ్ధి పొందనున్నారు. ప్రపంచంలో ప్రభుత్వ నిధులతో నడిచే ఆరోగ్య పథకాల్లో ఇదే అతిపెద్దది. ప్రస్తుతం రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన కింద పేద కుటుంబాలకు వార్షిక కవరేజీ రూ.30వేల మేర మాత్రమే లభిస్తోంది.

## రాష్ట్ర జీఎస్‌డీపీలో సగం హైదరాబాద్‌దే

హైదరాబాద్: రాష్ట్ర జీఎస్‌డీపీలో 45 శాతం హైదరాబాద్‌దేనని మంత్రి కేటీఆర్ తెలిపారు. హోటల్ తాజ్‌కృష్ణలో 66వ జాతీయ టౌన్ అండ్ కంట్రీ ప్లాన్సర్స్ కాంగ్రెస్ సదస్సును మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 2030 కల్లా దేశంలోని 50 శాతం జనాభా నగరాల్లో నివసిస్తుందన్నారు. మెరుగైన జీవనం కోసం, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రజలు నగరాలకు చేరకుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం మనదని వెల్లడించారు. మెరుగైన పాలన కోసం 21 కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 6 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను ఏర్పాటు చేస్తున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ కోసం చర్యలు తీసుకుంటున్నమన్నారు. చెరువులు, పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు.

చెరువుల్లో ఉన్న శిఖం భూములను ప్రభుత్వానికి అప్పగిస్తే 400 శాతం పరిహారం ఇస్తున్నామని వెల్లడించారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా భవననిర్మాణ అనుమతులు ఇస్తున్నామన్నారు.

## చెర్లోపల్లి గ్రోయిన్ మరమత్తులు చేపట్టాలి: మాజీ మంత్రి దాడి వీరభద్రరావు

అనకాపల్లి: చెర్లోపల్లి గ్రోయిన్ మరమత్తులు పక్కాగా చేపట్టాలని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు డిమాండ్ చేశారు. చెర్లోపల్లి గ్రోయిన్ అఖిలపక్షరైతు సంఘాల నాయకులతో కలిసి ఆయకట్టుదారుల జాయింట్‌గా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రోయిన్ నిర్వాహణ చూసి ఆసంతృప్తి వ్యక్తం చేశారు. గత 9సంత్సరాలుగా తాత్కాలికంగా ఇసుక బస్తాలు వేసి తూతూ మంత్రంగా నీరుపారించామని చేతులు దులుపుకోవడం తప్ప ఆయకట్టుకు నీరు పారించలేదని అన్నారు. గ్రోయిన్‌కు ఇరుపక్కాల ఇకుక ఎత్తుకొనిపోతున్న రెవెన్యూ, పోలీసుల, ఇరిగేషన్ అధికారులు స్పదించకపోవడం విచారకరమని అన్నారు. చెర్లోపాలెం గ్రోయిన్‌కు దగ్గరలో ఉన్న వెంకుపాలెం బ్రిడ్జి వద్ద కూడా ఇసుక తొలగిస్తున్నప్పటికి చర్యలు తీసుకోవడంలో నిర్వీర్యం చేయటంలో చూపిస్తున్న శ్రద్ద గ్రోయిన్స్ నిర్వాహణకు గాని, రైతుల సాగుభూములకు నీరు అందించాలనే దృక్పదం లేదని తక్షణ చెర్లోపల్లి గ్రోయిన్ మరమత్తులు చేపట్టాలని అందుకు అవసరమైన చర్యలు కలెక్టర్ తీసుకోవాలని కోరారు. ఆయన వెంటనీటిపారుదలశాఖ ఎఈ రామకృష్ణ, సీపీఐ పార్టీనాయకులు వై.ఎన్.భద్రం, కోరిబిల్లిశంకరరావు, సిపిఎం నాయకుల ఎ.బాలకృష్ణ, వ్యవసాయ దార్లసంఘం నాయకులు విల్లూరి రాము, బీశెట్టి కృష్ణఅప్పారావు, గంగుపాం నాగేశ్వరరావు, కొణతాల శ్రీనివాసరావు, కాండ్రేగుల విశ్వేశ్వరరావు, రాపేటి తాతారావు, ఆడారి గోవిందు, కర్రి బలరామస్వామి,శిలపరశెట్టిబాబి, బొడ్డపాటి రాజారావు, కాండ్రేగుల రవి, ఆడారి అప్పారావు,పాలిమేర కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించండి

**సీపీఎం నాయకురాలు వి.సత్యవతి**




సబ్బవరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిరసనలు చేసిన సీపీఎం నాయకులు

సబ్బవరం: కేంద్ర బీజేపీ ప్రభుత్వం 2018 ఫిబ్రవరి ఒకటవతేదీన పెట్టిన బడ్జెట్‌లో విశాఖ జిల్లాకు తీరని అన్యా యం చేశారని, ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించండని సబ్బవరం సీపీఎం నాయకురాలు వి.సత్యవతి ఆరోపించారు. మండల కేంద్రంలోని కేంద్రబడ్జెట్‌ను నిరసిస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మూడు రోడ్ల కూడలిలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం నాయకురాలు వి.సత్యవతి మాట్లాడుతూ ప్రజలందరూ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. విశాఖకు రైల్వేజోన్ ఇవ్వలేదని, రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. రాష్ట్ర విభజనలో ఇచ్చిన హామీ లనతో ఏ ఒక్కటి ఇవ్వలేదని, రాష్ట్రానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు చాలా దారుణమన్నారు. ఈ బడ్జెట్‌లోనైన ప్రభుత్వం స్పందిస్తుందని ఆశించిన వారికి నిరాశ మిగిలింది. రాబోయే కాలానికి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదలి రావాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో ఎం.గౌరీష్‌రావు, కె.కోటి, సీపీఎంపార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తులసీరావు జన్మదిన వేడుకలు

యలమంచిలి రూరల్ : విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు జన్మదిన వేడుకలు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ఆడారి అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఆడారి వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి తులసీరావు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఒ జానకీరామ్, కౌన్సిలర్లు చంద్రరావు, పడాల సూరిబాబు, పండూరి శ్రీను, గోవింద్, ఆదిబాబు, పార్టీ నాయకులు ఆడారి రమణ, సుందరపు బాబ్జీ, బడ్డేడ సురేష్, బిజిఆర్, కోడిగుడ్లు రమణబాబు, పెదపల్లి రమణ, అప్పారావు ఉన్నారు.

# ఘనంగా గుడ్‌షెప్పర్డ్ స్కూల్ 39 వ వార్షికోత్సవం

**ముఖ్య అతిథిగా ఏపీ కార్పోరేషన్ ఎండీ కాంతిలాల్ దండే**

అనకాపల్లి : తల్లి దండ్రుల ప్రోత్సాహంతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ కాంతిలాల్ దండే అన్నారు. గురువారం స్థానిక రావుగోపాలరావు కళాక్షేత్రంలో గుడ్‌షెప్పర్డ్ స్కూల్ 39 వ వార్సికోత్స వంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను క్రమశిక్షణతో పెంచాలన్నారు. ఉత్తమమైన లక్షణాలు అందేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాంటపుడే అంకితభావంతో విద్యార్థి లక్ష్యం సాదించడానికి మార్గం సుగమమవుతుందన్నారు ర్యాంకులను చూడకుండా విద్యార్థి చదువులో ఏ మేరకు వృద్ధి చెందుతున్నాడో గుర్తించాలన్నారు. విద్యార్థుల విజయం వెనుక తల్లి కృషి అపారమైందన్నారు. విద్యార్థులను దేశపౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షుడు వినయానంద్ 1978 లో ఈ సంస్థను స్థాపించడం అభినందనీయమన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ మంచి లక్ష్యంతో, నాణ్యతతో వినయానంద్ విద్యాసంస్థను అభివృద్ధి చేయగా వారి పిల్లలు ఇప్పుడు తండ్రి బాటలో పయనిస్తున్నారన్నారు. డైట్ కరస్పాండెటం దాడి రత్నకార్ మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తెలుసుకుని వారి ఉన్నతికి కృషి చేయాలన్నారు. క్రమశిక్షణతో చదువుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. అమెరికాకు చెందిన ప్రొఫెసర్ విన్‌సెంట్, స్కూల్ కరస్పాండెంట్ పాల్, లాలా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# 906 మందికి ఉచిత వైద్య పరీక్షలు

విశాఖపట్నం: డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి సేవాపీఠం ఆధ్వర్యంలో శుక్రవారం 906మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. సంచార వైద్యశాలల ద్వారా అక్కయ్యపాలెంలో, కైలాసపురం, బురుజుపేట, నేతాజీకాలనీ, మారికవలస ప్రాంతాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్యసేవలు పొందినవారు రాజ్యసభ సభ్యులు డా.టి.సుబ్బరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## *నర్సీపట్నం ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా బేగమ్*

నర్సీపట్నం : నర్సీపట్నం ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా జిలానిబేగమ్ బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో అనకాపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు నిర్వహించేవారు. ఈమెను నర్సీపట్నం ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా నియమించినట్లు ఆమె తెలిపారు.

## *4న అంట్లపాలెంలో శ్రీనివాస కల్యాణం*

రోలుగుంట : మండలంలో అంట్లపాలెం గణపతి ఆలయం వద్ద మండల సమరసత సేవా పౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం నిర్వహించనున్నట్లు పౌండేషన్ జిల్లా కన్వీనర్ శరగడం సత్యనారాయణ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఇక్కడ విడుదల చేశారు. టీటీడీ సౌజన్యంతో హిందరూ ధర్మపరిరక్షణ ట్రస్ట్ నేతృత్వంలో పౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయాలు నిర్మించిన ప్రతి చోటా శ్రీవారి కళ్యాణం జరుపుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఇటీవల అంట్లపాలెంలో నిర్మించిన గణపతి ఆలయంలో ఈ నెల 4న శ్రీవారి కల్యాణం నిర్వహించనున్నామన్నారు. పౌండేషన్ మండల సభ్యులు సత్యనారాయణ, కన్వీనర్ సంజీవి, కోకన్వీనర్ మడ్డు సత్యనారాయణ పాల్గొన్నారు.

## *ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా సవరణ చేయాలి*

**తహసీల్దార్ కనకారావు**

నాతవరం : తాజా నిబంధనల ప్రకారం ఈ నెల 14లోగా పోలింగ్ బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటింటికి వెళ్లి ఓటర్లు చేర్పులు మార్పులు చేయాలని తహసీల్దార్ పి.కనకారావు సూచించారు. ఈ నెల 4, 11 తేదీల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రాల వద్ద గ్రామసభలు నిర్వహించి ఓటర్ల చేర్పులు, మార్పులు నిర్వహించాలని బూత్‌లెవెల్ అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

## *ఉత్సాహంగా షెటిల్ టోర్నమెంట్*

నాతవరం : అడవి రాజులుబాబు పండగ సందర్భంగా నాతవరం గ్రామము లోని కోటమ్మ తల్లిగుడి గురువారం రాత్రి షెటిన్ నాన్ మెడలిస్ట్, మండల లెవెల్, ఇన్విటేషన్ టోర్నమెంట్ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. గెలుపొందినవారికి మొదటి బహుమతి-5000, రెండవ బహుమతి రూ.3000, మూడవ బహుమతి-2000గా నిర్ణయించారు. స్పాన్సర్స్ మొదటి బహుమతి ఏ. బి .ఎం .జమీలు, రెండవ బహుమతికి రుత్తలరమణ, మూడవ బహుమతి పైల. వి.రమణ అందజేయనున్నారు. ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించిన వారిలో ఎంపిపి సింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, ఎంపిటిపి అపిరెడ్డి మాణిక్యం తదితరులు ఉన్నారు.

## *కేంద్ర బడ్జెట్‌పై తీవ్ర ఆగ్రహం*

కొయ్యూరు : గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో రాష్ట్రానికి ఏ మాత్రం కూడా లాభం చేకూరదని వైసిపి విశాఖ సిటీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఆనంద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ రైల్వేజోన్ ప్రకటించలేదన్నారు. రాష్ట్రంకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ ప్రవేశపెట్టి వ్యాపారులు ఇప్పటికీ కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. నాలుగు సంవత్సరాలు దాదాపు పూర్తి అయినప్పటికీ రాష్ట్రంకు కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం సహకరించకపోవడం సరైంది కాదన్నారు. చంద్రబాబునాయుడు ఓటుకు నోటు కేసుకు భయపడి కేంద్రాన్ని నిలదీయలేక పోతున్నారన్నారు. ఏదిఏమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల రాష్ట్రంకు ఒరిగింది ఏమి లేదని ఆయన అన్నారు.

## ముమ్మరంగా వరి నూర్పులు

రావికమతం : మండలంలో పలు గ్రామాల్లో రైతులు వరి నూర్పులు ప్రారంభించారు. సంక్రాంతి తర్వాత వాతావరణం అనువుగా ఉండటంతో రైతులు నూర్పుల్లో నిమగ్నమయ్యారు. ఈ ఏడాది మండంలో కల్యాణపులోవ జలాశయం ఆయకట్టు కింద రెండు వేల హెక్టార్లలో వరి సాగు కాగా, మిగిలిన గ్రామాలలో వర్షాధారం, చెరువుల కింద మరో 1659 హెక్టార్లలో రైతులు వరి వేశారు. వరిని కొంత మేరకు చీడపీడలు ఆశించినప్పటికీ పంట ఆశాజనకంగానే పండింది. శివరాత్రి దాటితే వర్షాలు కూడా పడే అవకాశం ఉన్నందున నూర్పులపై రైతులు దృష్టి పెట్టారు. మండలంలో దొండపూడి, కొత్తకోట, గంపవానిపాలెం, జెడ్.కొత్తపట్నం, మేడివాడ, మత్స్యవానిపాలెం తదితర గ్రామాల్లో రైతులు నూర్పు పనుల్లో బిజిగా ఉన్నారు.

# వివాహిత హత్య కేసును ఇద్దరు అరెస్టు



కొయ్యూరు : మండలంలోని డౌనూరు జీడితోటల్లో జరిగిన గుర్తు తెలియని వివాహిత హత్య కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారం, ఫోన్‌కాల్ ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు హంతుకులను పట్టుకున్నారు. వివాహేతర సంబంధం పెట్టుకునే వ్యక్తే ఆమెను హతమార్చాడు. కొయ్యూరు సిఐ ఉదయ్‌కుమార్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటవురట్లకు చెందిన జనదేవి రాంబాబు తాపీమేస్త్రీగా హైదరాబాద్‌లో పని చేస్తున్నాడు. హైదరాబాద్ పటాన్‌చెరువు సమీపంలో టీ దుకాణం నిర్వహిస్తున్న మైసపు శివమ్మతో పరిచయం ఏర్పడింది. అక్కడే రోజూ టీ తాగి, భోజనం చేసేవాడు. ఇలా ఇద్దరి మధ్య పరిచయం కాస్త వివాహేతర సంబందం అయింది. శివమ్మకు వివాహమైనా భర్త లేదు. రాంబాబుకు భార్య, కుమారుడు ఉన్నారు. తనతో పూర్తిగా ఉండిపోవాలని రాంబాబును శివమ్మ పదేపదే కోరేది. రాంబాబు కొడుకును కూడా ఇక్కడకు తీసుకువచ్చి ఉంచేయాలని అనేక సార్లు చెప్పింది. భార్య దగ్గరకు వెళ్లకుండా తనతో పూర్తిగా ఉండిపోవాలని పట్టుపట్టింది. సంక్రాంతి సందర్భంగా రాంబాబు, శివమ్మ కలిసి కోటవురట్ల వచ్చారు. ఇక్కడకు వచ్చిన తర్వాత కూడా భార్యను వదిలిపెట్టి కొడుకుతో కలిసి తనతో రావాలని గొడవ చేసింది. శివమ్మ దగ్గర నుంచి రూ.2లక్షలు వరకు రాంబాబు తీసుకున్నాడు. ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని, లేదా కొడుకును తీసుకొని తనతో రావాలని పట్టుపట్టింది. ఈ విషయం గ్రామంలో కొందరికి తెలిసింది. ఈమెతో పాటు ఉంటే భార్యతో ప్రమాదం వస్తుందని రాంబాబు భావించాడు. స్నేహితుడు కర్రి నరేశ్‌తో కలిసి హత్య చేయాలని ప్లాన్ వేశాడు. జనవరి 22న శివమ్మను పర్యాటక ప్రాంతమైన చింతపల్లి మండలం తాజంగి తీసుకువచ్చారు. అక్కడ సాయంత్రం వరకు ఆ ముగ్గురు ఉన్నారు. అయితే జనాలు ఎక్కువగా ఉండటం వల్ల అక్కడ హత్య చేయడం కురదలేదు. దీంతో డౌనూరు సమీపంలో జీడి తోటలను ఎంచుకున్నారు. చీకటి పడిన తర్వాత శివమ్మ, రాంబాబు, నరేష్‌లు జీడితోటల్లోకి వచ్చారు. ముందుగా అనుకున్న ప్రకారం ముగ్గురూ కలిసి మద్యం సేవించారు. ఈ సందర్భంగా రాంబాబు, శివమ్మల మధ్య వాగ్వివాదం జరిగింది. మద్యం మత్తులో ఉన్న శివమ్మ మెడను రాంబాబు బ్లేడ్‌తో కోశాడు. దీనికి నరేష్ సహకరించాడు. తర్వాత రోజు ఏమి తెలియనట్లు వారిద్దరూ గ్రామంలోకి వచ్చారు. వెళ్లేటప్పుడు ముగ్గురు వెళ్లి ఇద్దరు రావడంపై కొందరికి అనుమానం వచ్చింది. 24న జీడితోటల్లో మృతదేహం కనుగొన్న కొయ్యూరు పోలీసులు విచారణ చేపట్టారు. 25న అన్ని పత్రికల్లో వార్తలు వచ్చాయి. దీంతో కోటవురట్లకు చెందిన కొందరు సిఐకు సమాచారం ఇచ్చారు. వారి ఆధారంగా విచారణ ప్రారంభించారు. హంతుకుడు ఫోన్‌ను ట్రాఫ్ చేశారు. చివరికి అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు.

# సమర్ధవంతంగా భూమి రికార్డుల స్వచ్ఛీకరణ



నర్సీపట్నం : ఈ నెల 6వ తేదీ నుండి నిర్వహించనున్న భూమి రికార్డుల స్వీచ్ఛీకరణను సమర్థవంతంగా నిర్వహించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సూర్యారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో తాశీల్దార్ లు ఇతర రెవెన్యూ సిబ్బందితో స్వచ్ఛీకరణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ గతంలో భూమి రికార్డుల స్వచ్ఛీకరణ చేసినప్పటికీ ఇంకా కొన్ని పొరపాట్లు తప్పులు తేడాలు ఉన్నట్లు తెలిసిందని చెప్పారు. భూమి హక్కుదారు, సాగుదారులను గుర్తించడం, భూమి విస్తీర్ణం, సరిహద్దులు, స్వభావాల గూర్చి పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలన్నారు. భూమిపై ఉన్న వారసులు లేక కొనుగోలుదారులు వద్దనుండి సాక్ష్యాలు, డాక్యుమెంట్ లను పరిశీలించాలన్నారు. ఎవరిదైనా పేరు మార్చవలసి వచ్చినప్పుడు సరి అయిన ధృవపత్రాలు, ఆధార్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. వారసులు ఎక్కువమంది ఉన్నప్పుడు అందరి సమక్షంలో వ్యక్తిగత వాంగ్మూలాలను పరిగణలోనికి తీసుకొని పూర్తి నిర్ధారణ అయిన తరువాత నమోదు చేయాలని చెప్పారు. వివాదాస్పద భూములు, వారసత్వ తగాదాలు, డాక్యుమెంట్లు లేకపోవడం వంటి విషయాలలో జాగ్రత్తగా పరిశీలించి పై అధికారుల సలహాలు తీసుకోవాలన్నారు. రెవిన్యూ గ్రామం, పంచాయతీల తేడాలను గుర్తించాలని, రైతువారీ, జమీందారీ, ఇనాం భూములు, యజమాని, పట్టాదారు, కౌలుదారులు గూర్చి క్షుణ్ణమైన అవగాహన కలిగించుకోవాలి అన్నారు, ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఎటువంటి డాక్యుమెంట్లలో లేని వారిపై గ్రామ రెవిన్యూ అధికారి సుమోటోగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. డిఫారంపట్టా భూమి వివరాలు నమోదు చేయడంలో జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. గ్రామంలోని భూముల ను లావాదేవీలను, అనుభవాలను గుర్తిస్తూ గ్రామ రెవిన్యూ అధికారి అవగాహనతో అజమాయిషీ ఉండాలని పేర్కొన్నారు. తరువాత సర్వే చేసే సమయంలో సర్వేయర్ వీఆర్వో రైతులను కలిసి విషయ సేకరణ చేయాలన్నారు. అనంతరం సర్వేయర్లు విఆర్‌ఒలు అడిగిన సందేహాలకు ఆర్డీవో సూర్యారావు, తాసిల్దార్ వేణుగోపాలరావు, అప్పలనాయుడు సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో కార్యాలయ పరిపాలనాధికారి వి.ప్రకాశరావు, డివిజన్ లోల తహసీల్దార్ లు వివి. రమణ, అంబేద్కర్, కనకారావు, సిద్దయ్య, పి.అప్పలనాయుడు. తారకేశ్వరి, డివిజనల్ సర్వేయర్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్లు, రెవెన్యూ ఇనస్పెక్టర్లు, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రోడ్లు విస్తరణ, డ్రైనేజి ఏర్పాట్లలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి...

**- సి.పి.ఐ. జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు..**



చీడికాడ రోడ్డులో డ్రైనేజి ఏర్పాటులో అధికారుల తప్పిదాలు చూపుతున్న రెడ్డిపల్లి..

చోడవరం : చోడవరం-చీడికాడ రోడ్డు విస్తరణ, డ్రైనేజి ఏర్పాట్లలో ఇంజనీరింగు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని భారత కమ్యూనిష్టు పార్టీ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ చీడికాడ రోడ్డులో అధికారులు చేపట్టిన డ్రైనేజి కాలువల తవ్వకాలు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. ఎస్సీ బాలికల హాస్టల్ ఎదురుగా దుర్గాదేవి ఆలయానికి సమీపంలోను, నూకాలమ్మ ఆలయ సమీపంలోను అధికారులు మార్కింగు చేసిన డ్రైనేజి కాలువలు అష్టవంకర్లు తిరిగిందన్నారు. రోడ్లు విస్తరణ సమయంలో పాత బస్టాండు వద్ద రాజకీయ నాయకుల అండదండలతో పంచాయితీ స్థలాల్లో దర్జాగా పాగా వేసి, శాస్వత కట్టడాలు నిర్మించిన బడా వ్యాపారులైన ఉప్పల శంకర్రావు కిరాణా మర్చంట్, రామక్రిష్ణా వైన్స్ వంటి వారిని వదలిపెట్టి, అమాయకులైన చిన్న వ్యాపారులను బెదిరించి, వారి జీవనోపాధిని తొలగిస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. దీనిపై ఇంజనీరింగు అధికారులను ప్రశ్నించినప్పటికి మళ్లీ అదే తంతు కొనసాగిస్తూ చీడికాడ రోడ్డులో నిర్మిస్తున్న డ్రైనేజి తవ్వకాల్లో పలు అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. కాసులకు కక్కుర్తి పడుతున్న సంబంధిత రహదార్లు మరియు భవనముల శాఖ ఇంజనీరింగు అధికారులు చీడికాడ రోడ్డులో ఎస్సీ బాలికల హాస్టల్ ఎదురుగా గల బడా భవన యాజమానులతో కుమ్మక్కై వారి ఇంటి ముందు వదిలిపెట్టి, ప్రస్తుతం చేపడుతున్న డ్రైనేజి కాలువను వంకరటింకర్లుగా తవ్వుతున్నారన్నారు. దీని వలన వానలు, వరదలు వచ్చినప్పుడు, సాధారణ సమయాల్లోను డ్రైనేజిల్లో మురుగునీరు సరిగా వెళ్లకపోవడంతో ప్రజలు మళ్లీ ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. దీని కారణంగా అపారిశుద్ధ్యం ఏర్పడి, ప్రజారోగ్యానికి హాని కలుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, బడా బాబులకు వత్తాసు పలుకుతూ నిభంధనల పేరుతో పేద, బడుగు బలహీన వర్గాల వారి ఇళ్లను ఇష్టానుసారం కూలుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణం ఉన్నతాధికారులు స్పందించి చీడికాడ రోడ్డులో చేపడుతున్న రోడ్ల విస్తరణ, డ్రైనేజి నిర్మాణాలను నిబంధనల ప్రకారం కొనసాగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. బడాబాబులకు తలొగ్గి కాలువలను వంకరగా నిర్మిస్తే సి.పి.ఐ, ప్రజాసంఘాల ఆద్వర్యంలో ఉద్యమించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి.పి.ఐ కార్యదర్శి నేమాల హరి, కార్యదర్శి ఆబోతుల శ్రీనివాసరావు, దుర్గా కోలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

**IN THE HONOURABLE COURT OF THE 2nd ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.1506/2016**

**Between:**
**Sri.Yenni Venugopala Rao ...Plaintiff**
**And:**
**Sri.Ghanto Manoj Kumar ...Defendant**
**To**
**Ghanto Manoj Kumar, S/o.Mallikeswar, aged about 42 years, Hindu, Real Estate Business, R/o Door No.58-17-4/1, Sanjivayya Nagar, Opp. NSTL Gate, N.H.5 Road, NAD Post, Visakhapatnam-530 007.**

**NOTICE**

Please take notice that the plaintiff filed the above mentioned suit on O.S.1506/2016 before the above court for the recovery of the amount due under the Memorandum of sale agreement dt.04-05-2013 between the plaintiff and the defendant in the above suit and it is stood posted to **20-02-2018.** You are hereby required to attend the said Honourable Court on **20-02-2018 at 10.30 A.M.** in person or through your advocate. If you fail to do so, the matter will be decided in your absence.

**K.Khageswara Rao, B.A., B.L.,**
**Advocate, D.No.47-11-8,**
**1-C, Kuppili Apartments,**
**Dwarakanagar,**
**Visakhapatnam-530016,**
**Cell NO.9247393393.**

Visakhapatnam,
Dt. 31-01-2018

# విజయభాను సంపాదకీయం

## నిరాశపరిచిన బడ్జెట్

వ్యవసాయరంగంలో యాంత్రీకరణ ప్రవేశించి, సామూహిక క్షేత్రాలకు రంగం సిద్ధమవుతున్నది. ప్రచ్ఛన్న నిరుద్యోగాన్ని రూపుమాపడం, మానవ వనరుల సంపూర్ణ వినియోగం, వలసలు లక్ష్యంగా చూస్తే సమాజంలో సగం ఉండే మహిళల ఉపాధి కల్పన ప్రాధాన్యం పొందుతున్నది. స్వయం సహాయక బృందాలు సంప్రదాయ జీవనోపాధి నుంచి మహిళలను బయటపడేసి, ఆధునిక ఆర్థిక వ్యవస్థలో భాగం చేయడానికి బాట వేయాలె. ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి విభిన్నరంగాలలో ఈ బృందాల ప్రాధాన్యం విస్మరించలేనిది. కానీ తాజా బడ్జెట్ వీటికి తగిన ప్రాధాన్యాన్ని ఇవ్వడంలో విఫలమైంది. దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిని రేకెత్తించిన కేంద్ర బడ్జెట్ సాదాసీదాగా ఉండి నిరాశపరిచింది. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలు వంటి కీలకమైన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో కొత్తగా బడ్జెట్‌లో కనిపించేది ఏమీ లేదు. ప్రభుత్వం ఆశించిన రీతిలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య భారీగా పెరిగిందనేది ఆర్థిక సర్వేలోనే ప్రభుత్వం వెల్లడించింది. కొన్నేండ్లుగా మధ్యతరగతిపై పన్నుల భారం మోపుతూ కార్పొరేట్ ట్యాక్స్‌ను తగ్గించే పోకడ కనిపిస్తున్నది. ఇదే క్రమంలో చిన్న పరిశ్రమలకు ఈసారి 25 శాతం కార్పొరేట్ ట్యాక్స్ తగ్గిపోయింది. వ్యవసాయ, గ్రామీణ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్టు ఆర్థికమంత్రి జైట్లీ తమ బడ్జెట్ ప్రసంగంలో చెప్పుకున్నారు. కానీ ఈ వ్యవసాయ రంగ సంక్షోభానికి తగిన రీతిలో పరిష్కారాలు సూచించలేక పోయారు. బడ్జెట్ లో జనరంజక విధానాలు పెద్దగా లేనప్పటికీ, పేదలకు వైద్య బీమా ప్రపంచంలోనే అతి పెద్దది గా చెబుతున్నారు. కానీ ఇదీ ప్రజల అనారోగ్య సమస్యకు తగిన చికిత్స కాదు. 125 కోట్లకు పైగా ఉన్న దేశ జనాభాలో అత్యధిక శాతం పేదలే. వీరికి వైద్యం అందుబాటులోకి తేవడం సభ్య సమాజ లక్షణం. ప్రజారోగ్య వ్యవస్థ పటిష్ఠం చేయడం ద్వారానే ఇది సాధ్యపడుతుంది. కానీ పేదలకు వైద్యం పేర వసూలు చేసే ప్రజాధనం సర్కార్ దవాఖానలను బలోపేతం చేసే బదులు ప్రైవేట్ రంగాన్ని పెంచి పోషిస్తాయనడంలో సందేహం లేదు. వ్యవసాయరంగాన్ని మెరుగుపరుచడానికి, గ్రామీణ ప్రాంత అభ్యున్నతికి వీలుగా 14. 34 లక్షల కోట్లు ప్రకటించినట్టు ఆర్థిక మంత్రి జైట్లీ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. ఉపాధి కల్పన, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు, గ్రామీణ మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్న ట్టు జైట్లీ వెల్లడించారు. దేశవ్యాప్తంగా 22 వేల సంతలను మెరుగుపరుచడానికి రెండు వేల కోట్లు, వ్యవసాయ రవాణా ఏర్పాట్లకు ఐదు వందల కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయ రుణాల కోసం పదకొండు లక్షల కోట్ల మేర కేటాయిస్తున్నట్టు కూడా ఆర్థికమంతి వెల్లడించారు. 96 జిల్లాల్లో నీటిపారుదల కొరత తీర్చడానికి 2,600 కోట్లు కేటాయించారు. ఈ ప్రతిపాదనల న్నీ ఆశించదగినవే అయినప్పటికీ, తరిచిచూస్తే సంతృప్తికరంగా లేవు. తీవ్రస్థాయిలో ఉన్న వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించగల సమగ్ర చర్యలు ఇందులో లేవు. 2022 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లవుతుందని, అప్పటివరకు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రధాని మోదీ పిలుపు ఇచ్చారని జైట్లీ గుర్తుచేశారు. కానీ గత నాలుగేండ్ల మోదీ పాల న గమనించినా, తాజా బడ్జెట్‌ను పరికించినా మోదీ ఈ లక్ష్యాన్ని సాధించగల సూచనలు కనిపించడం లేదు. 86 శాతం బక్క రైతులేనని చెబుతున్నప్పుడు వారి అభివృద్ధికి అనుసరించే వ్యూహమేమిటో స్పష్టంగా చెప్పలేదు. యాసం గి పంటకు ఉత్పత్తి వ్యయానికి ఒకటిన్నర రెట్లు కనీస మద్దతు ధర ఇచ్చే ఏర్పాటు చేస్తామని అన్నారు. కానీ దానికి అనుసరించే విధానంపై కసరత్తు చేసినట్టు కనిపించడంలేదు. కరువు ప్రాంతాల పరిస్థితి గమనిస్తే నీటి పారుదల కేటాయింపులు ఏమూలకూ సరిపోవు. రైతుకు గిట్టుబాటు ధర రావడం ఎట్లా అనేదే అసలు సమస్య. పెట్టుబడి ఖర్చు, నిర్వహణ, దిగుబడి, నిలువ, రవాణా, మార్కెట్ హెచ్చు తగ్గుల వంటి అనేక అంశాలతో ముడిపడి ఉన్న అంశమిది. నీటి సౌకర్యం, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండటం, పెట్టుబడి తోడ్పాటు, రుణాలు అందించడం మొదలైన నిర్దిష్ట చర్యలతో కూడిన వ్యూహం లేకుండా కేటాయింపులు ఫలితాలను ఇవ్వవు. వ్యవసాయరంగం నుంచి, గ్రామీణ ఉపాధిని విడదీసి చూడలేం.

వ్యవసాయరంగంలో యాం త్రీకరణ ప్రవేశించి, సామూహిక క్షేత్రాలకు రంగం సిద్ధమవుతున్నది. ప్రచ్ఛన్న నిరుద్యోగాన్ని రూపుమాపడం, మానవ వనరుల సంపూర్ణ వినియోగం, వలసలు లక్ష్యంగా చూస్తే సమాజంలో సగం ఉండే మహిళల ఉపాధి కల్పన ప్రాధాన్యం పొందుతున్నది.

## సుందర నగరంగా విశాఖ : ఎమ్మెల్యే గణబాబు



గోపాలపట్నం: విశాఖనగరాన్ని సుందరంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత మనందరిపై ఉందని, అందుకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు అన్నారు. జివియంసి నిధుల నుండి కొనుగోలు చేసిన చెత్త సేకరణ, వాహనాలు, మినీ కాంపాక్టర్, బాబ్ క్యాట్‌లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ దేశంలో పారిశుధ్యం శుభ్రపరచడంలో విశాఖకు మంచిపేరుందన్నారు. విశాఖ వీధుల్లో, కాలువల్లో వున్న చెత్తను తొలగించడంలో ఇంతవరకూ కష్టతరంగా కార్మికులకుండేదని ఇప్పుడు ఆధునిక టెక్నాలజీతో ఉన్న బాబ్‌క్యాట్ యంత్రం వలన చిన్న చిన్న సందుల్లో కాలువలను కూడా శుభ్రం చేయవచ్చన్నారు. ప్రపంచంలో టెక్నాలజీలతో తయారైన ఏ వాహనమైన ముందుగా విశాఖ వస్తుందన్నారు. విశాఖ సుందరంగా వుంటే పెట్టుబడులు వస్తాయన్నారు. పరిశ్రమలు వస్తాయని తద్వారా యువతకు ఉద్యోగం వస్తుందన్నారు. ఇప్పటికే విశాఖ పర్యాటక ప్రాంతంగా రూపు దిద్దుకుందన్నారు. విశాఖ దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జోనల్ కమిషనర్ సి.హెచ్.సత్యనారాయణ మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో వాహనాలను కొనుగోలు చేసి విశాఖను సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంహెచ్ఓ జ్యోతి, సూపర్‌వైజర్ శ్యామ్, ఎస్ఐ వెంకట స్వామి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న బీమా అందజేత



పరవాడ: పరవాడ మండలము ముత్యాలమ్మ పాలెం గ్రామంలో బొందురమేష్ రోడ్డుప్రమాదంలో క్రిందట నెల ఇరవైఏడువతేదిన మృతి చెందారు. వారి బార్య ముత్యాలమ్మకు ప్రభుత్వ ఎన్టీఆర్ చంద్రన్న బీమా పథకం కింద తక్షణ సాయం రూ.5వేలు వైస్ ఎంపిప చింతకాయలసుజాత ముత్యాలు చేతులు మీదగా శుక్రవారముఅందజేసారు . మిగతా నాలుగు లక్షల తొంభై ఐదువేలు త్వరలోనే అందేలా కృషిచేస్తామని అన్నారు.

అనంతరము వైస్ ఎంపిపిసుజాత మాట్లాడుతూ చంద్రన్న బీమా -పేద ప్రజల పాలిట దీమా అని అన్నారు. కావున ప్రజలందరు చంద్రన్న బీమా పథకంలో చేరా లన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు మరియుబీమామిత్ర హేసురత్నం మరియు తదితరులు పాల్గొన్నారు.

**చిలకలగెడ్డ గేటు వెంకయ్యపాలెం మధ్యలో చెట్టును ఢీ కొన్న కారు పర్యాటకులతో అరకు నుండి విశాఖ వెళుతుండగా ప్రమాదం జరిగింది. కారులో బెంగాలీ పర్యాటకులు వున్నారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగ లేదు. కారు డ్రైవర్‌కు మధ్యలో ఫిట్స్ వచ్చి అదుపు తప్పి చెట్టును ఢీ కొన్నట్లు స్థానికులు చెబుతున్నారు.**







**యలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గ శాసన సభ్యులు మరియు విశాఖపట్నం(రూరల్) జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు శుక్రవారం విశాఖపట్నం సిటి-తెలుగు దేశం పార్టీ కార్యలయం(ఎన్.టి.ఆర్.భవన్ లో) రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మరియు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిర్వహణలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.**



**విశాఖ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. కార్యక్రమా నికి సమన్వయ కర్తలు సత్తి రామ కృష్ణరెడ్డి, ఉషాకిరణ్, పార్టీ సీనియర్ నాయకులు పీతల మూర్తి యాదవ్, తుళ్ళి చంద్ర శేఖర్, నగర అనుబంధ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, రాధ, ఆనందబాబు, కాళిదాస్ రెడ్డి పాల్గొన్నారు.**



**వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గం మద్దిల పాలెం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజక వర్గ ఇన్‌ఛార్జి వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్టేట్, సిటీ నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మహిళా అధ్య క్షులు మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్ దారుణంగా ఏపీ ప్రజలను మోసం చేసిందని విశాఖపట్నం రైల్వే జోన్ అంశం ప్రస్థావన లేదని తీవ్ర అన్యాయం జరిగిం దన్నారు. ఓటుకు నోటు కేసులో మన సీఎం మాట్లాడటం లేదని ఎద్దేవా చేశారు. విశాఖ ప్రజలు ఖచ్చితంగా రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పే విధంగా ప్రజలకు తెలియజేయాలని, ప్రతి ఒక్కరూ సైనికుల వలే పనిచేయాలన్నారు.**

**కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.**

## కవి సమయం

### అప్పుడు-ఇప్పుడు

**దేశం- ఎంతముందుకు పోతుందీ**
**ఒకసారి వెనుకకు చూస్తే;**
**కాలం-ఎంతవేగం పరుగులు తీస్తుంది**
**ఒకసారి ముందుకు చూస్తే;**
**డిగ్రీలు చదవాలంటే,**
**పట్టాలు పొందాలంటే;**
**దేశంలో ఏ మూలకోవెళ్ళి చదవాలి**
**పొయ్యి దగ్గర ఆకుమడిలా**
**కాలేజీలు వెలిసాయి ...॥దేశం॥**
**పొయ్యి మీదకు అన్నీ ఉన్నా!**
**పొయ్యి క్రిందకు కర్రలు లేకున్నా!**
**పస్తులుండవల్సిందే!**
**అవి-ఇవి లేకున్నా!**
**ఆడర్ ఇస్తే ఆహారపదార్థాలు**
**ఇంటికే వస్తున్నాయి ...॥దేశం॥**
**చచ్చే వారానికి -వార్త అందేది**
**ప్రాణం... పోగడ - మనష్యులు రాకడ**
**చిటికలోనే జరిగిపోతుంది ...॥దేశం॥**
**నీటి కోసం-ఏటికి**
**నిండు శూలాలు - దొంతే కూడలతో**
**పర్లాంగుల దూరం వెళ్లేది**
**పరుగులు తీస్తూ గంగమ్మ**
**ఇంటికి వస్తుంది ...॥దేశం॥**
**అమావాస్య-పౌర్ణమి**
**విడి-విడిగా కన్పించేవి**
**సౌర విద్యుత్ వచ్చి**
**పగలు-రాత్రి తేడా లేకుండా**
**వెలుగులు -జిలుగులు చేస్తుంది ...॥దేశం॥**
**లక్షా! కోటి మాట వినడమే తప్పా!**
**చూసేది లేదు**
**లక్షా! కోటి-డాలరు-మిలియన్స్**
**చూస్తున్నారు- గలా గలా ఆడిస్తున్నారు ...॥దేశం॥**
**నిన్న లేదు- మొన్న పెళ్లైనట్లుంది**
**అంత వేగంగాతేమిటి?**
**షష్టిపూర్తి ఏమిటి?**
**రిటర్నమెంట్ ఏమిటి?**
**ఏం అనుభవించానని--చ॥చా ...॥దేశం॥**

*రచన : ఎల్ సిద్దూ*
*సెల్ నెం: 7702977293*

## పంచాంగం

మాసం : మాఘ; తిథి : తదియ మ.2.20; పుబ్బ మ.3.09; రా.వ.10.12ల 11.46.

**శనివారం 03-02-2018**

**మేషం** :మంచి వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్తమలుపు తిరుగుతాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం.

**వృషభం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిరచరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది.

**మిథునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి.

**కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది.

**సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం.

**తుల** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం.

**వృశ్చికం** : ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది.

**ధనుస్సు** : దంపతుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. మీ ఆంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది.

**మకరం** : రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది.

**కుంభం** : స్త్రీలకు కాళ్లు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికం అవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది.

**మీనం** : సహోద్యోగులు, సన్నిహితులతో సమావేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. సిమెంటు, ఇనుము, కలప వ్యాపారస్తులకు కలసిరాగలదు. స్త్రీలకు ఆరోగ్యంలో మెలకువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుముఖం చేసుకోగలుగుతారు.

## ఘనంగా వాసుపల్లి జన్మదిన వేడుకలు





విశాఖపట్నం : ఎమ్మెల్యే వాసుపల్లి జన్మదినాన్ని పురస్కరించుకుని 25వ వార్డు కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో లక్ష్మిటాకీస్ జంక్షన్ రక్తదాన శిబిరం నిర్వహించారు. పేదలకు దుప్పట్లు, పండ్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. వాడవీధిలో పేదలకు దుప్పట్లు, పండ్లు వస్త్రాలు, బియ్యం పంపిణీ చేశారు. మహమ్మద్ హనీఫ్ ఆధ్వర్యంలో షాదీకానాలో పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపినీ చేశారు. పోలీసు బెరాక్స్ చిరువర్తలకు సంఘం ఆధ్వర్యంలో భారీ అన్న దానం చేశారు. వన్టౌన్లోని గ్లోబల్ టెక్కికల్ సర్వీస్ ఆధర్యంలో 150 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.

యం.డి. హుసేన్ (బాబ్జి) ఆధ్వర్యంలో 50 మందికి రేషన్, 50 మందికి దుప్పట్లు, 50 పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు.





## స్వచ్ఛ సర్వేక్షన 2018 కార్యక్రమంలో అందరూ బాగస్తులు కావాలని కరపత్రాలు పంపిణి



భీమునిపట్నం : స్వచ్ఛభారత్ స్వచ్ఛ సర్వేక్షన 2018 కార్యక్రమంలో భాగంగా భీమునిపట్నం జోనల్ ఏరియాలోగల ఎగువపేట, అప్పికొండ వీధి, మెయిన్ రోడ్స్‌ల యందు పర్యటించి స్వచ్ఛ సర్వేక్షన 2018 కార్యక్రమంలో బాగస్తులు కావలసిందిగా కోరుతూ కరపత్రాలు పంపిణి చేసి స్వచ్ఛత పై అభిప్రాయ సేకరించారు.భీమిలి జోనల్ ఏరియాలో చిన్నబజార్ వద్ద జమ్మూ చెరువు పార్క్ నందు కొత్త గా నిర్మించిన గార్డెన్ కంపోస్ట్ పిట్‌ల జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు పర్యవేక్షించారు సదరు పిట్‌ల యందు తయారు అయిన కంపోస్ట్‌ను పార్క్‌నందు గల మొక్కలకు ఉపయోగించుటకు తగు చర్యలు తిసుకోవలిసిందిగా శానిటరీ సిబ్బంది కని అదేశించారు. భీమునిపట్నం జోనల్ ఏరియా లో గల కమర్ షియల్ ఏరియా లో గల షాపు లకు ప్లాస్టిక్ డస్ట్ బిన్ లు జోనల్ కమిషనర్ అంధ జేస్తూ షాపుల ద్వారా ఉత్పన మయ్యా చేత్తలను రోడ్డుపైన కాలువాలలోను పడవెయ కుండా వారికీ అందిచిన డస్ట్‌బిన్‌లో ఉంచి మునిసిపల్ వాహనాలకు అధించాలని వ్యాపార స్తులను, ప్రజలను కోరుతూ స్వచ్ఛ సర్వేక్షన 2018 కార్యక్రమం నందు విశాఖ నగరపాలక సంస్థకు ఉన్నత ర్యాంకును సాధించుటకు సహకరించవలసిందిగా జోనల్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోన్ టి.డి.పి.అద్యక్షులు గంటా.నూకరాజు, భీమునిపట్నం జోనల్ ఆఫీస్ శానిటరీ సిబ్బంది ఇన్‌స్పెక్టర్ కె.రవి టి.డి.పి.నాయుకులు గిడుతూరి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి మండలంలో నీరు చెట్టు పనులు ప్రారంభం

భీమునిపట్నం : భీమిలి మండలం కె.నగర ప్పాలెంలో పది లక్షలతో నీరు చెట్టు పనులు ప్రారంభించారు.

అలాగే నిడిగట్టు ఎస్సీ కాలనీలో టి.డి.పి. దళిత తేజంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చిక్కాల విజయబాబు ఎం.పి.పి యరబాల. క్రిష్ణవేణి.జెడ్పీటీసీ సరగడ అప్పారావు, వైస్.ఎం.పి.పి. గరికిన.నాగమణి, టి.డి.పి రూరల్ అధ్యక్షులు డి.ఏ.ఎన్.రాజు, భీమిలి టి.డి.పి. డివిజన్ అద్యక్షులు గంటా.నూకరాజు, తెలుగు మహిళా జిల్లా రూరల్ అద్యక్షురాలు కురిమిన. లీలావతి, సర్పంచ్‌లు, టి.డి.పి నాయుకులు అనిల్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రారంభం




రావులపాలెం : ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కల్గిస్తూ చైతన్య పరిచేందుకే రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిఐ బొక్కా పెద్దిరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భముగా ఆయన మట్లాడుతూ ఈ భద్రతా వారోత్సవాలు ఈ నెల 7వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీస్ రవాణా శాఖలు తమ వంతు కృషి చేస్తున్నాయని, మానవ తప్పిదం అజాగ్రత్తలవల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనాలు నడిపేవారు ప్రధానంగా హెల్మెట్ ధరించక పోవడం వల్ల ఎక్కువ మంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని, జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన చోదకులు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలు నడుపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారి కుటుంబాలే కాకుండా అమాయకుల కుటుంబాలు వీధిన పడుతున్నాయని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడ రాదని, రవాణాశాఖ ప్రమాణాలు అందరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మరీ ముఖ్యంగా నేటి యువత బైక్ రేసుల పేరుతో ప్రమాదాల భారిన పడుతున్నారని, పోలీసు యంత్రాంగం వీరిపై కఠినంగా వ్యవహరించి చట్టరీత్యా చర్యలు చేపడుతుందని, రోడ్డుపై తిరిగే ప్రతి వాహన దారుడు ఇన్స్యూరెన్సు, లైసెన్సు, పొల్యూషన్, రికార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.

ఈసమావేశంలో ఏఎస్సై ఆర్‌విరెడ్డి, హెచ్‌సి అమ్మిరాజు, పోలీసు సిబ్బంది, సీతా రామా ఆటోయూనియన్, టాక్సీ డ్రైవర్ల యూని యన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశానికి హాజరుకాను
### కౌన్సిలర్ కామేశ్వరి

పెద్దాపురంః ప్రజలచే ఎన్నుకోబడి ప్రజాప్రతినిధిగా, పరిపాలనా భాగస్వామిగా ప్రజా సమస్యల పరిష్కారానికి చట్టసభలో గళమెత్తిన మహిళలకు రక్షణ లేకపోవడం, అవమానాల పాలుకావడం దురదృష్టకర పరిణామమని పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్‌లో 17వ వార్డు కౌన్సిలర్ తాళాబత్తులు ఉదయ భాస్కర కామేశ్వరి అన్నారు. జనవరి 30న ఒక మహిళా కౌన్సిలర్‌ను 12వ వార్డుకు చెందిన ఒక కౌన్సిలర్ అసభ్యకరంగా మాట్లాడిన విధానం చాలా బాధకలిగించిందని, ప్రజాస్వామ్యంలో మహిళలకు రక్షణ కరువైందని, ఇటువంటి ప్రవర్తన కలిగిన కౌన్సిలర్లు ఉన్న కౌన్సిల్ సమావేశాలకు మహిళలు హాజరు కాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఉన్నతమైన కౌన్సిల్ సభ కౌరవ సభలా మారకముందే మహిళలను అవమానపరిచే వారిపై చర్యలు తీసుకుని అటువంటి వారిని కౌన్సిల్ సమావేశాలకు బహిష్కరించి మహిళలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత పాలకులు తీసుకోవాలని, లేనిపక్షంలో రానున్న కౌన్సిల్ సమావేశాలకు హాజరు కాలేమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

## లక్కి హైట్స్‌లో సుందర కాండ ప్రవచనాలు



పెద్దాపురం : స్థానిక నువ్వుల గుంటవీధిలోగల సప్తగిరి విల్లాస్ లక్కి హైట్స్ అపార్ట్‌మెంట్‌లో ఎం.ఎస్. రామారావు రచించిన సుందరకాండ గానము మరియు ప్రవచనములు డాక్టర్ పి శ్రీనివాస్‌చే శుక్రవారం నిర్వంచబడినవి. శనివారం సీతారామల కల్యాణం మరియు ప్రసాద వితరణ జరుగనని శ్రీనివాస భక్తమండలివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల భక్తులతోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరింగింది. ఈ కార్యక్రమంలో భక్తమండలి అధ్యక్షులు శ్రీరాంసత్యనారాయణ, ఉపాధ్యక్షులు కంచర్ల శివరాం, కార్యదర్శి తమ్మన శ్రీనివాస్, సహాయకార్యదర్శి పెనుమర్తి గోవిందరాజు శర్మ, కోశాధికారి దాసరి సత్యనారాయణ పాల్గొని కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు.

## చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ

యానాం : జాతీయ స్థాయిలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్‌వారు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో యానాం పబ్లిక్‌స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నట్లు స్కూల్ ప్రతినిధి జి. బాలాజీసుధాకర్ తెలిపారు. కేటగిరి ఎ లో అంగడి సత్యభాస్కర్, బిలో పువ్వల మణిశంకర్, విజేతలుగా నిలిచి ప్రసంశాపత్రం మొమోటాలు గెలుచుకున్నారు. పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో యానాం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ చింతా వెంకటరామయ్య బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశా ప్రతినిధులు ఆనాల వీరబద్రరావు, పి. తాతాబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలతో గ్యాస్ డీలర్లు సమావేశం




యానాం : యానాం కోపరేటివ్ స్టోర్స్ ద్వారా భారతీయ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ గ్యాస్ వినియోగదారులతో సమావేశం నిర్వహించి గ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక యుకెవి నగర్‌లో కోపరేటివ్ స్టోర్స్ అధికారి లంకా విద్యాసాగర్, ఎండి మొమ్మిడి శంకర్, అధ్యక్షతన సమావేశాలు నిర్వహించి గ్యాస్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్యాస్ వాడకంపై, ప్రమాదాలపై వివరించారు. గ్యాస్ వినియోగించేటప్పుడు లబ్ధిదారులు జాగ్రత్తలు పాటించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచనలుచేశారు.




104 ఏరియాలో దక్షిణనియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ జన్మదిన సందర్భంగా పుష్పగుచ్ఛలు అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న 15వ వార్డు ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీశివప్రసాద్, రమణారావు, కోటీశ్వరరెడ్డి, లక్ష్మణరావు, వెంకటేవ్వరరెడ్డి, సింహాచలం, ఎరుకమాంబా ఆలయం కమిటీ సభ్యుడు, పరదేశమ్మ ఆలయ కమిటీ సభ్యులు.

## మహిళలను చిన్నచూపు చూడటం తగదు

యానాం : సమాజంలో మగ్గవారికంటే ఆడవారిని చిన్నచూపు చూడటం ఎంతమాత్రం తగదని ప్రభుత్వ ఆసుపత్రి డిడి ఎంవిఎస్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో మహిళా శిశు అభివృద్ధి శాఖ, ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన బేటీబచావో - బేటీ పడావో పై యానాం హెల్త్ వర్కర్స్ అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరభంగ జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలు అధిరోహించిన మహిళల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ఎస్ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ ఆడపిల్లలు సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఆడవారిపై దాడులుచేయడం చులకనగా చూడటం వంటి సంఘటనల వలన ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా ప్రజలలో సరైన అవగాహన లేకపోవడం ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వీటిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ చైతన్యంతో మెలగాలన్నారు.

ఈ కార్యక్రమంలో నున్నా వెంకట రామకృష్ణారావు, ఎస్ఎ నాయుడు, ఎం. ప్రియంక, వివిఎస్ తాతారావు, కె. శ్రీనివాసు, డి.వి. ప్రసాద్, ఎ. శ్రీదేవి, నూక రత్నం, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన షటిల్ పోటీలు



భీమునిపట్నం తగరపువలసలోని గత నాలుగు రోజులుగా ఎన్.సి.వై ఆధ్వర్యంలో జరుగుతున్న పాలకుర్తి రాంబాబు స్మారక ఉత్తరాంధ్ర స్థాయి ఛాలెంజర్ ట్రోఫీ షటిల్ పోటీలు ముగిసాయి. ఈ పోటీల్లో విన్నర్లుగా ఎస్.సి రైల్వే కిరణ్ మౌళి పార్టనర్స్, వైఆర్ఎం తాళ్ళవలస, రన్నర్‌లుగా ఎస్ సి రైల్వే కిరణ్, ఉపేంద్ర, ఎన్ సి వై చిట్టివలస, మూడవది సూర్య పార్టనర్సు వేపగుంట, ఎన్నా.సి.వై చిట్టివలస, నాల్గవది నాగేంద్ర పార్టనర్సు ఆరిలోవ, అదే విధంగా ఎన్ సి వై చిట్టివలస జట్లు గెలుపొందాయి.బెస్ట్ టీం గా బిపి బజూరియా నిలిచింది. కాగా విన్నర్లకు భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణం, రన్నర్లకు కోరాడ రాజబాబు బహుమతులు అందజేశారు. షీల్డులు కేథరిన్ సంస్థలు డైరెక్టర్ ఆలీవర్ రాయ్ స్పాన్సర్ చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గంటా ప్రతినిధి చిక్కాల. విజయ్ బాబు విచ్చేయగా,మాజీ ఎంపిపి గాడు వెంకటప్పడు, నాయకులు అనీల్ ప్రసాద్, కాళ్ళ నగేష్,దాము, పట్టణ తెదేపా అధ్యక్షులు కొప్పలరమేష్, మణికంఠ నాగరాజు,రవ్వవెంకటరావు, ఎన్.సి.వై అధ్యక్షుడు నందిక రమణ్, గురువరెడ్డి,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాలూకా ఎపిఎన్‌జిఓ సమావేశం

రావులపాలెం : ఎపి ఎన్‌జిఓ సమావేశం స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం జరిగింది. కొత్తపేట తాలూకా యూనిట్ ఎపిఎన్‌జిఓ అధ్యక్ష కార్యదర్శులు యాళ్ళ వెంకటేశ్వర్లు, కొవ్వూరి ప్రభాకరరెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి అశోక్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి ఎన్. చంద్రశేఖరరెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ తాలూకా యూనిట్ల పర్యటనలో భాగంగా నేడు రావులపాలెం విచ్చేసినట్లు తెలిపారు. ఈ సందర్భముగా యూనిట్‌లో ఖాళీగా సహాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి పోస్టులలో కోఆప్షన్ ద్వారా సహాధ్యక్షుడుగా అడ్డగర్ల శ్రీధర్, సంయుక్త కార్యదర్శిగా కొప్పిశెట్టి ఏడుకొండలును ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బూరుగు ఆశీర్వాదం, ఉపాధ్యక్షులు డివి రమణ, పసుపులేటి శ్రీనివాస్, ఏఎల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాఘపౌర్ణిమ జాతర





పాయకరావుపేట : విశాఖజిల్లా ఎస్ రాయవరం మండలం, రేవుపోలవరం సముద్రతీరంలో బుధవారం వేకువనుంచే వేలాది భక్తులు సముద్రస్నానం ఆచరించారు, మాఘ పూర్ణిమ హిందూ సాంప్రదాయాల్లో అతి ముఖ్యమైన రోజు. పాశ్ పూర్ణిమా నుండి మొదలయ్యే రోజువారీ స్నానం మాఘ పూర్ణిమా లో ముగుస్తుంది. ఈ సమయంలో అన్ని స్వచ్ఛంద పనులు సులభంగా నెరవేరుతాయని ఆశిస్తారు. అందు వల్ల ప్రజలు వారి సామర్థ్యా న్ని బట్టి వారికి అవసర మైన దాతృత్వాన్ని అందిస్తారు. మాఘమాసం నెలలోని పవిత్ర స్నానం ఆచరించటం వలన సర్వరోగాలు నశించి అష్టైశ్వర్యాలతో కీర్తిని పొందుతామని భక్తుల విశ్వాసం. దీంతో ప్రజలు పవిత్ర స్నానం ఆచరించి దాన ధర్మాలను చేయటంతోపాటు స్థానిక లక్ష్మీ మాధవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఎపిఎస్ ఆర్ టిసి వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతూ భక్తులను తీరప్రాంతాలకు తరలిస్తున్నాయి. దీంతో సమీప ప్రాంతాలనుంచే కాకుండా ఉత్తరాంధ్ర, ఏజెన్సీనుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరావటంతో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటుచేసారు.

ఇద్దరు సిఐ స్థాయి అధికారులతో పోలీస్ బలగాలను ఏర్పాటుచేసి పరిస్థితిని సమీక్షిస్తూ, గజఈత గాళ్ళను అందుబాటులో వుంచి నట్లు నర్సీపట్నం ఏఎస్పీ తెలిపారు. స్నానాలు ఆచరించటానికి వచ్చే మహిళా భక్తులకు ఇక్కడి నిర్వాహ కులు ప్రత్యేక ఏర్పాట్లుచేసి తాగు నీటి వసతి కల్పించారు. అలాగే నక్కపల్లి మండలం రాజయ్యపేట, చందనాడ,పాయకరావుపేట మండలం పెంటకోట, రాజవరం, పాల్మన్ పేట, అచ్యుతాపురం మండలం పూడిమడకల్లో వేలాది భక్తులు సముద్రస్నానం ఆచరిస్తుండటంతో జిల్లాలోని తీరపాతాలు ఆహ్లాదకరమైన సందడి వాతావరణం నెలకొంది.

## నాయుళ్ళు ఆంధ్రాని పూర్తిగా ముంచారు
### - బోలిశెట్టి సత్యానారాయణ



విశాఖపట్నం : శుక్రవారం నగరంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొల్లిశెట్టి సత్యనారాయణ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, ఎం. వెంకయ్యనాయుడు కలిసి ఆంధ్రప్రదేశ్‌ను ఏ విధంగా ముంచారో వివరించారు. వీరిద్దరూ దొందుకు దొందే అన్నట్లుగా గత నాలుగేళ్ళుగా ప్రజలను తప్పుదోవపట్టించారన్నారు. దీనికీ బడ్జెట్‌లో ఆంధ్రాకు కేంద్రప్రభుత్వం కేటాయింపులు నిదర్శనమని, రాజధాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికీ ఆర్థిక సహాయం చేస్తామన్న కేంద్ర ప్రకటనలు నేడు బేలగా తేలిపోయాయన్నారు. ప్రత్యేక హెూదా అక్కర్లేదు దాన్ని తలదన్నేల ప్రత్యేక ప్యాకేజీ ఇస్తారు అది చాలు రాష్ట్రాభివృద్ధికి అన్న నాయుడ్లు నేడు మోసంచేసి ఆంధ్రుల ఆత్మగౌరవం మంటకలిపారన్నారు.

బిల్లులో పెట్టిన విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, కేంద్రప్రభుత్వ విద్యాసంస్థలు, కేంద్రరంగ పరిశ్రమలు అమలులో ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. హామీ ఇచ్చిన రాజ్యసభలో వెంకయ్యనాయుడు ఇప్పుడు అధ్యక్షునికగా ఉన్నారని కనీసం ఇప్పుడైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకునే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏమి జవాబిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర బిజెపి నాయకులు కూడా కనీసం నోరు విప్పలేదన్నారు. ముఖ్యమంత్రి ముందే ప్రత్యేక హెూదా కావాలని అడిగివుంటే ఈ పరిస్థితి ఉండేదికాదన్నారు. ఈ ముగ్గురు నాయుళ్ళ మోసాల్ని గమనించి వారిని వెలివేయాలన్నారు.

మరో ప్రక్క ప్రతిపక్ష హెూదా కల్గిన పార్టీకూడా తనకేమీ పట్టనట్టు వ్యవహరిస్తూ, అధికారమే లక్ష్యంగా పర్యటిస్తు, ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలకే పరిమితమయ్యారన్నారు.

ఇక ప్రత్యేక హెూదా కావాలంటే కేవలం రాహుల్ గాంధీ మాత్రమే ఇవ్వగలరని అధికారంలోకి వస్తే అంధ్రులికి హక్కుగా సంక్రమించే ప్రత్యేక హెూదా వస్తుందన్నారు. ఎంతమంది ఏకమైనా ప్రత్యేక హెూదా హక్కుగా వచ్చితీరుతుంది అన్నారు. ఈ సందర్భంగా ఆయన పిలుపుకు స్పందించి సమావేశానికి హాజరైన పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి

# ప్రాణాలు కాపాడుకోండి

7వ తేదీ వరకు ట్రాఫిక్‌పై అవగాహన సదస్సులు

ఈస్ట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు





విశాఖ క్రైం : రోడ్లపై ప్రయాణించేటప్పుడు స్కూటర్లు, భారీ వాహనాలు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఎదుటి వారికి ఇబ్బంది కలగకుండా ప్రమాదాలు నివారిస్తూ తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని నగర ట్రాఫిక్ పోలీసు ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పోలీస్ ట్రైనింగ్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఏవిఎన్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై పలు సూచనలు చేశారు. ఈ నెల 7వ తేదీ వరకు ట్రాఫిక్‌పై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఈస్ట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చిగురుపల్లి శ్రీనివాసరావు తెలియజేశారు. ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, హైస్కూల్స్‌కు సంబంధించిన సుమారు 300 మంది విద్యార్థినీ విద్యార్థులు, 60 మంది ఆటో డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరందరికీ ట్రాఫిక్‌పై పలు అంశాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవీఎన్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఆర్‌వి రమణ, ఎంవిఐ ఎ.రవిశంకర్, వన్ టౌన్ ఎస్ఐ మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# 13 రోజుల్లో 40,553 మరుగుదొడ్ల నిర్మాణం

- 98,112 మరుగు దొడ్ల జియోట్యాగింగ్ పనులు పూర్తి చేయాలి
- ఫిబ్రవరి 15కల్లా ఓడీఎఫ్ జిల్లాగా విశాఖను తీర్చిదిద్దాలి

విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం : రానున్న 13 రోజుల్లో 40,553 మరుగుదొడ్ల నిర్మాణ పనులు, 98,112 మరుగుదొడ్ల జియోట్యాగింగ్ పనులు పూర్తి చేసి విశాఖను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. త్వరితగతిన పని చేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలన్నారు. శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మరుగుదొడ్ల నిర్మాణం, జియోట్యాగింగ్ పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5న రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మరుగుదొడ్ల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. గత వీడియో కాన్ఫరెన్స్‌తో పోల్చుకుంటే ప్రస్తుతం మునగపాక, పరవాడ, యలమంచిలి, నర్సీపట్నం, పెందుర్తి మండలాల్లో మరుగుదొడ్ల నిర్మాణం శతశాతం పనులు పూర్తిచేసి రికార్డు సృష్టించాయన్నారు. అందుకు అధికారులను అభినందించారు. జియో ట్యాగింగ్ పనులు సహా త్వరిత గతిన పూర్తి చేయించేలా రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయించలేకుంటే అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ జి. సృజన, సహాయ కలెక్టర్ మిషా సింగ్, జడ్.పిసిఇఓ జయప్రకాష్ నారాయణ్, డ్వామా పీడీ కల్యాణ చక్రవర్తి, ఆర్.డబ్ల్యుఎస్ ఎస్ఈ మెహర్ ప్రసాద్, డిపిఓ కృష్ణవేణి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## గరుడవాహనంపై ఆదికేశవుని దర్శనం

నవాబుపేట: నవాబుపేటలోని శ్రీ ఉదయవర్లస్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో స్వామివారు గరుడవాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. తదుపరి పేట ఉత్సవంలో ఊరేగారు. విశేష అలంకారంలో కొలువుదీరిన స్వామివారిని కమనీయంగా దర్శించుకుని భక్తులు నైవేద్యాలు, కర్పూర నీరాజనాలు సమర్పించారు. మధ్యాహ్నం వేదపండితులు శ్రీదేవి, భూదేవిలతో ఆదికేశవుని కల్యాణం కమనీయంగా నిర్వహించారు.

# అంగన్‌వాడీల ఆందోళన

విజయనగరం: కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సమగ్రశిశు అభివృద్ధి కోసం కేటాయించిన నిదులు శూన్యమని..తద్వారా శాఖను నిర్వీర్యపరిచి, ప్రేవేటీకరణ చేసే ఉద్ధేశ్యంతోనే కేంద్రం నిధులు విషయంలో మొండి చేయిచూపిందని సి.ఐ.టి.యు.సి నాయకులు టి.వి.రమణ ఆరోపించారు. శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రం నుంచి కార్యకర్తలతో ఊరేగింపు నిర్వహించారు. తదుపరి రైల్వేస్టేషన మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ చేరుకుని మానవహారం జరిపారు. సుమారు అర్ధగంటపాటు జరిగిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐ.సి.డి.ఎస్. ద్వారా ఏటా 2 కోట్ల మంది బాలింతలు, 8 కోట్ల మంది పసిపిల్లలూ పౌష్టికాహారాన్ని అందుకుంటున్నారని ఇప్పుడు బడ్జెట్ కేటాయించకపోతే వారి పరిస్థితి దారుణంగా మారుతుందని అన్నారు. పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా బడ్జెట్ కేటాయించకపోవటం వల్ల అంగన్‌వాడీ కార్యకర్తలు ఇరుకున పడతారని ఈ బడ్జెట్ సామాన్యులకు నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సంఘప్రతినిధి సుధారాణి తదితులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కల్యాణం

- భక్తులకు కన్నుల పండువ చేసిన ఉత్సవమూర్తులు
- శివనామ స్మరణతో మార్మోగిన మురళీనగర్
- కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం





మురళీనగర్ : లోకకల్యాణార్థమై మురళీనగర్ రామాలయం మాఘపౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం కన్నులపండువగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ ఐలూరి శ్రీనివాస దీక్షితుల ఆధ్వర్యంలో శివాలయ ప్రధానార్చకుడు భానుమూర్తి కల్యాణకార్యక్రమాన్ని గావించారని ఆలయ ప్రధాన కార్యదర్శి సనపల వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మాఘ పౌర్ణమి రోజున చంద్రగ్రహణం కావడంతో ఆ రోజు జరగవలసిన కల్యాణాన్ని శుక్రవారం జరిపించడం జరిగిందని వరప్రసాద్ తెలియజేశారు. అనంతరం కల్యాణ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులందరికీ భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. తేది 13.02.2018 మంగళవారం పరమశివునికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి 9 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో లింగోద్భవకాలంలో సామూహిక రుద్రాభిషేకం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పరమ శివుని కృపాకటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ కార్యదర్శి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పిబివికె ప్రసాదరావు, బివిఎన్ రెడ్డి, పెంటకోట వెంకటరావు, రవికిరణ్, పెంటకోట శ్రీను మరియు భక్తబృందం పాల్గొన్నారు.

# అకౌంట్స్ బుక్స్ సక్రమంగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎస్.కొండయ్య

విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎస్.కొండయ్య శుక్రవారం విజయనగరం జిల్లా డ్రైవర్ల సంఘ భవనాన్ని పరిశీలించారు. సంఘానికి చెందిన అకౌంట్స్ బుక్స్, మినిట్స్ బుక్స్ తదితర సంఘపరమైన అంశాలకు నిశితంగా పరిశీలించారు. ఎప్పటికప్పుడు పుస్తకాలను సక్రమంగా నిర్వహించాలని అధ్యక్ష ఎన్నికలు జరిపించేందుకు తగు సూచనలు కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సంసాని శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు యండమూరి నాగరాజు, జిల్లా అధ్యక్షులు రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఏ.ఆనందరావు (సమాచారశాఖ) కోశాధికారి ఎం.రామారావు మరియు మున్సిపల్ డ్రైవర్లు జగన్నాధరాజు, ఫైర్ సర్వీసు డ్రైవర్లు పాల్గొన్నారు.

# బడ్జెట్ ప్రవేశంలో మంత్రి అశోక్ 'ఫేల్'

విజయనగరం: ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిధులు సమీకరించడంలో జిల్లాకు చెందిన కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు విఫలమయ్యారని వై.యస్సార్.కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) ఆరోపించారు. తెలుగుదేశం నేతలు, పార్లమెంటు సభ్యులు విశాఖకు రైల్వేజోన్ వచ్చేస్తుందని ప్రగల్భాలు పలికారని, బడ్జెట్‌లో రైల్వేజోన్ ప్రస్తావన లేకపోవడం చూస్తుంటే దేశం పార్లమెంటు సభ్యులు స్వంత పనులు చక్కబెట్టుకోవడం తప్ప రైల్వేజోన్‌ను పట్టించు కోలేదని ఆయన విమర్శించారు.బడ్జెట్‌లో గిరిజన యూనివర్సిటీకి 10కోట్లు కేటాయించడం చూస్తే ఈ కేటాయింపులు స్థలసేకరణ, ప్రహరీగోడతో పాటు భవన నిర్మాణాలకు ఈ కేటాయింపులు ఏమాత్రం చాలవని శ్రీనివాసరావు అన్నారు.

కేంద్రప్రభుత్వంనకు ఇది చివరి బడ్జెట్ అని ఇక ఎన్నికల సంవత్సరంలో ఓట్‌ఆన్‌అక్కౌంటు బడ్జెట్టు ఉంటుందని అటువంటప్పుడు ఉత్తరాంధ్ర అభివృద్ధి, రైల్వేజోన్ వంటి అంశములు కలగా మిగిలి పోతాయన్న సందేహాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అశోక్‌గజపతిరాజు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైల్వేజోన్, ఉత్తరాంధ్రకు అభివృద్ధి నిధులు తేవాలని శ్రీనివాసరావు కోరారు.

అశోక్‌గజప తిరాజు తనశాఖకు సంభందించిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం శంఖు స్థాపన ఎప్పుడు జరుగుతుందో చెప్పాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## క్రీడల అభివృద్ధికి 120 కోట్లరూ మంజూరు

శాప్ ఎం.డి. బంగార్రాజు

విజయనగరం:జిల్లాలో క్రీడల అభివృద్ధికి 120 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని శాప్ ఎం.పిబంగార్రాజు పేర్కొన్నారు. గురువారం డా.ఆర్.డా.ఎ.సమావేశ మందిరంలో క్రీడామైదానాల అభివృద్ధి, స్పోర్ట్స్ స్కూల్స్ ఏర్పాటుపై అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూరాజీవ్ క్రీడా మైదానాన్ని అంతర్జాతీయప్రమాణాలతోఓ అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాజీవ్ క్రీడా మైదానం అభివృద్ధికి అవసరమైన అంచనాలు, ఆకృతులు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆయన సూచిచంచారు. మార్చి 31వ తేదీలోగా క్రీడా వికాస కేంద్రాల పనులు పూర్తిచేయాలని స్పష్టంచేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతలు పాటించాలని పేర్కొన్నారు. విజయనగరం పట్టణంలో 3 కోట్ల రూపాయలతో స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తామన్నారు.ప్రపంచస్థాయి ప్రమాణాలతో విజ్జి స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుచేస్తామని తెలియజేశారు. ప్రతి అసంబ్లీ నియోజకవర్గానికి ఇండోర్ స్టేడియం, అవుట్‌డోర్ స్టేడియం, 150 క్రీడా మైదానాలు మంజూరు చేశామని తెలిపారు. క్రీడామైదానాలు సకాలంలో, నిర్ధిష్ట సమయానికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు క్రీడావికాస కేంద్రాలు, ప్లేఫీల్డ్, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు, రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులుఆరునెలల్లో పూర్తిచేయాలని క్రీడామైదానాల పురోగతిపై ప్రతి నెలా సమీక్షిస్తామని స్పష్టచేశారు. జిల్లా క్రీడాకారులందరికీ ఏపయోగపడేలా క్రీడాసామగ్రినిక్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. అకడమిక్ ఎంపిక చేస్తామని తెలిపారు. రానున్న పదేళ్ళల్లో అంతర్జాతీయ పతకాలు జిల్లాకు వచ్చేలా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలియజేసారు. పాఠశాలల్లో క్రీడామైదానాలకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్-2 కె.నాగేశ్వరరావు, డి.ఇ.ఓ. నాగమణి, డి.ఎస్.డి.ఓ. సూర్యారావు, ఉద్యానవనశాఖ ఉప సంచాలకులులక్ష్మీనారాయణ, పి.ఆర్.పి.ఐ.యు ఇ.ఇ. ఎం.శ్రీనివాస్, ఉడా ఇ.ఇ. బలరామరాజు, రహదారుల భవనాలశాఖ డి.ఇ. తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు నగరంలో కలకత్తా యువకుని హత్య : పోలీసుల అదుపులో నిందితుడు

గాజువాక క్రైం : ఉక్కునగరంలోని సెక్టర్-5 త్రిష్టా మైదానంలో ఏర్పాటు చేస్తున్న హ్యాండీక్రాఫ్ట్ మేళాలో స్టాల్స్ ఏర్పాటు విషయంలో ఇద్దరు యువకుల మధ్య గురువారం రాత్రి వివాదం నెలకొంది. ఈ వివాదం చిలికిచిలికి గాలివానగా మారి కలకత్తాకు చెందిన పారా సింగ్ (35), జాకీర్ సింగ్‌ల మధ్య తీవ్ర వివాదం చెలరేగడంతో శుక్రవారం ఉదయం ఇరువురి మధ్య కొట్లాట జరిగింది. ఈ ఘటనలో పారా సింగ్ హత్యకు గురికాబడ్డాడు. జాకీసింగ్ ఆవేశాన్ని ఆపుకోలేక తన వద్ద ఉన్న ఇనుప రాడ్‌తో పారా సింగ్ తలపైన , ఛాతిపైన కొట్టడంతో పారా సింగ్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారాన్ని అందుకున్న స్టీల్‌ప్లాంట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ ప్రారంభించారు. అయితే, హత్య చేసిన జాకీసింగ్ మాత్రం సంఘటనా స్థలంలోనే వుండడంతో పోలీసులు అదుపులోనికి తీసుకుని హత్యకు వినియోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. పారా సింగ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విశాఖ కెజిహెచ్‌కు తరలించారు.



# రమేష్‌పై దర్యాప్తునకు రెఢీ..పాత్రికేయుల 'ఢీ'

విజయనగరం: నిత్యం పాత్రికేయులతో..జిల్లా అధికారులతో సత్సంబంధాలు నెరుపుతూ అందరికి తలలో నాలుకలో ఉండాల్సిన జిల్లా పౌరసంబంధాల అధికారి(డి.పి.ఆర్.ఓ) రమేష్ ఖచ్చితంగా ఉచ్చులో చిక్కుకున్నారనే చెప్పాలి. కేవలం కొందరి ప్రోద్భల్యంతో..గ్రూపురాజకీయాలు నడుపుతూ పాత్రికేయుల మధ్య ఇటీవల చిచ్చు పెట్టారని పలువురు ఆరోపించారు. అంతేకాకుండా జిల్లా అధికారులను, జిల్లా కలక్టరును సైతం తప్పుతోవపట్టించి అనేక విషయాల్లో తలదూర్చి పలువురి అక్షింతలు మీదన వేసుకున్నారు. ఇటీవల ఎ.పి.యు.డబ్ల్యు.జె ప్రాయోజితంగా నిర్మించిన జిల్లా ప్రెస్‌క్లబ్ విషయంలో కూడా అనవసరపు రాద్ధాంతాలు చేసి పాత్రికేయులను రెండుగా విడదీసి వారి మధ్య వైరుధ్యాలను పెట్టడమే కాకుండా పాత్రికేయ భవనం సీజు చేయడంలో ప్రధానపాత్ర పోషించారు. చివరకు ఒక పాత్రికేయ మిత్రులు చలపతిరావు మృతి చెందితే తనకు నచ్చిన వారిని ప్రభుత్వ వాహనంలో ఎక్కించి, మిగతా వారిని వెక్కిరిస్తునట్టు ఫోన్లు వారికి చేశారని, ప్రభుత్వ వాహనం నిత్యం తన సొంతపనులకే ఎక్కువ తిరుగుతుందని కొందరు గుసగుసలాడుతుంటారు. అతని శల్య సారధ్యం వల్ల పాత్రికేయులు విసుగు చెందారని 'పనికంటే, ముందు పెత్తనం' తన హక్కుగా భావిస్తుంటారన్న భావన అందరిలో నెలకుంది. ఒక ట్రేడు యూనియన్ పాలసీతో నడుస్తున్న, చట్టబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్న పాత్రికేయ భవనం సభ్యత్వాలు తన ముందు జరగాలని దానికి తనొక వైస్‌చైర్మన్‌గా చెప్పుకుంటూ కలక్టరును కూడా తప్పుతోవ పట్టించారని పాత్రికేయులు సమాచార శాఖకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రమేష్‌పై దర్యాప్తుకు ఆదేశించిన ప్రభుత్వం ఆర్.జె.డి.తిలక్, డిప్యూటీ డైరక్టర్ మణిరాంతో పాటు మరో ఇద్దరు అధికారులను దర్యాప్తు అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. దీంతో స్పందించిన కమీషనర పై ఆదేశాలను జారీ చేశారు. డి.పి.ఆర్.ఓ రమేష్ గత కొంతకాలంగా తమ కార్యాలయానికి వచ్చే పేపర్లు సైతం అమ్మేస్తున్నారని, అలాగే ప్రచారం కోసం ఇచ్చిన నిధులు ఓ.డి.ఎఫ్‌ను తన ఇష్టారాజ్యంగా తనకు నచ్చిన పత్రికలకు ప్రకటనలు ఇచ్చి, మిగతా వారికి మొండి చేయి చూపటం...కమీషన్లు ఇచ్చిన వారికే ప్రకటనలు జారీచేయటం... కార్యాలయంలో సిబ్బందిని అనేక రకాలుగా మానసిక వేదనకు గురిచేయటం అలవాటని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ దర్యాప్తు ఏర్పాటుచేస్తే వారి ఆవేదన, ఇబ్బందులు తెలపడానికి సిద్ధంగా ఉన్నామని ఆ సమయం..తేదీలను కూడా తెలపాలని కోరుతున్నారు.

అసలు వారి కార్యాలయంలో ఏం జరుగుతుందో తెలుసుకుందామంటే అవసరమున్నా, లేకున్నా వారు జిల్లా కలక్టరు చుట్టూ తిరుగుతూ ఇచ్చకాలు చెబుతుంటారని పలువురు చెవులు కొరుక్కుంటున్నారు.

# దయచేసి ఫోన్లు స్విచ్ఛాఫ్ చేయండి

## అండర్-19 క్రికెటర్లకు ద్రవిడ్ ఆదేశాలు




దిల్లీ: అండర్-19 భారత యువ క్రికెటర్లకు కోచ్ రాహుల్ ద్రవిడ్ తమ ఫోన్లు స్విచ్ఛాఫ్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశాడట. ఇదంతా వారి కోసమే. ఎందుకంటే శనివారం ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఫైనల్లో భారత్-ఆస్ట్రేలియా తలపడనున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆటగాళ్ల ఏకాగ్రత దెబ్బతినకుండా ఉండేందుకు అండర్-19 భారత జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్ ఫైనల్ ముగిసే వరకూ ఫోన్లు స్విచ్ఛాఫ్ చేయాల్సిందిగా ఆటగాళ్లకు ఆదేశాలు జారీ చేశాడట. ద్రవిడ్ ఇలా ఆటగాళ్లకు ఆదేశాలు జారీ చేయడం ఇదే తొలిసారి కాదు. మొన్నటికి మొన్న ఐపీఎల్ వేలం సమయంలోనూ వారికి క్లాస్ పీకిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ కోసం వేలం ఏటా నిర్వహిస్తారు. అండర్-19 ప్రపంచకప్‌లో ఆడే అవకాశం మాత్రం రెండేళ్లకు ఒకసారి మాత్రమే వస్తుంది. ఆటపై దృష్టి పెట్టండి అని ద్రవిడ్ ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశాడు. ఆటగాళ్లు ఫోన్లు వాడుతూ ఉంటే వారి ఏకాగ్రత దెబ్బతింటుందని, ఒత్తడికి గురవుతారని భావించే ద్రవిడ్ ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని పలువరు హర్షం వ్యక్తం చేశారు. పాక్‌తో సెమీఫైనల్ అనంతరం మా కుమారుడు శివమ్ మావితో మాట్లాడదామని ప్రయత్నించాను. కానీ, ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. గత ఆదివారం చివరి సారిగా శివమ్‌తో మాట్లాడాను. ప్రధాన మ్యాచ్‌లకు ముందు ఫోన్లు వాడొద్దని ద్రవిడ్ ఆదేశాలు జారీ చేసినట్లు అప్పుడే శివమ్ మాతో చెప్పాడు అని శివమ్ తండ్రి పంకజ్ మావి తెలిపారు. భారత్-ఆస్ట్రేలియా మధ్య శనివారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది. టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో భారత్.. ఆసీస్‌పై విజయం సాధించిన సంగతి తెలిసిందే. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 6.30గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం కానుంది.

## మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ టోర్నీకి గ్రంథి రవితేజ ఎంపిక

### ఆర్థిక సహాయమందించిన స్వాతి కృష్ణారెడ్డి



విశాఖ సిటీః ఫిబ్రవరి 8 నుంచి కజకిస్థాన్‌ల్ జరగనున్న ఇండోగజాక్ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ టోర్నీకి నగరానికి చెందిన గ్రంథి రవితేజ ఎంపికయ్యాడు, ఈ సందర్భంగా స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ స్వాతి క్రిష్ణారెడ్డి రవితేజను తన సంస్థ ప్రధాన కార్యాలయం, బాలయ్య శాస్త్రి లేఔట్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నీకి( ఫ్రీ స్టేలే 50మీ, 100మీ) భారత్ నుంచి నగరానికి చెందిన రవితేజ ప్రాతినిధ్యం వహించడం చాలా గర్వించదగ్గ విషయం అని, తాను ఈ పోటీలలో నగరానికి బంగారు పతకం తీసుకురావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా ఆయన రవితేజకు కజకిస్థాన్ వెళ్ళడానికి ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ వినియోగదారుల సత్వర సేవకై

# సీసీసీ మొబైల్‌యాప్

### — ప్రారంభించిన ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్‌వై దొర —




విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ వినియోగదారులకు నాణ్యమైన సత్వర సేవలందించేం దుకు సీసీసీ మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. శుక్రవారం ఉదయం ఏపీఈపీడీసీఎల్ కార్పొ రేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై. దొర ఈ మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ దొర మాట్లాడుతూ ఈ మొబైల్ యాప్ వినియోగదారులకు మరింత సత్వర సేవలనందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. వినియోగ దారులనుండి సీసీసీ టోల్ ఫ్రీ నెంబర్ 1912కి వచ్చిన విద్యుత్ అంతరాయాల ఫిర్యాదులను కస్టమర్ కాల్ సెంటర్ సిబ్బంది నమోదు చేసుకుని ఈ యాప్ ద్వారా సంబంధిత లైన్‌మేన్ కు ఫిర్యాదుల వివరాల సమాచారం వెంటనే చేరవేస్తారన్నారు. విద్యుత్ సమస్యని త్వరగా పరిష్కరించిన లైన్‌మేన్ అక్కడ నుంచే విద్యుత్ పునరుద్ధరించినట్లు కస్టమర్ కాల్ సెంటర్‌కి ఈ మొబైల్ యాప్ ద్వారా సమాచారం పంపించడం జరుగుతుందన్నారు. కస్టమర్ కాల్ సెంటర్ నుంచి వినియోగదారుని మొబైల్ యాప్‌కు ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదును పరిష్కరించినట్లు తెలియజేస్తామన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు & పశ్చిమ గోదావరి జిల్లాల వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఏ సమయంలోనైనా సీసీసీ టోల్ ఫ్రీ నెం. 1912కి ఫిర్యాదు చేసి పరిష్కారాలు పొందవచ్చునన్నారు. ఈ యాప్ రూపొందించిన సంస్థ సిబ్బందిని సీఎండీ హెచ్‌వై దొర ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ బి. శేషు కుమార్, టివిఎస్ చంద్ర శేఖర్, ఆపరేషన్స్ సీజీఎం పివివి సత్యనారాయణ, జనరల్ మేనేజర్లు శ్రీనివాసమూర్తి, జి. శరత్ కుమార్, ఎం. సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# కొత్త చరిత్ర సృష్టిస్తారా?

## నేడు భారత అండర్-19 క్రికెట్ జట్టు ఫైనల్‌పోరు




మౌంట్ మాంగనీ: యువ కెరటాల క్రికెట్ పండుగకు నేడుతో తెరపడనుంది. 22 రోజుల పాటుసాగిన అండర్-19 క్రికెట్ ప్రపంచకప్ పోరు మరికొద్ది గంటల్లో ముగియనుంది. యువ జట్ల మెగా సమరంలో భారత్-ఆస్ట్రేలియాలు అమీతుమీ తేల్చుకోనున్నాయి. శనివారం ఉదయం గం. 6.30 ని.లకు మౌంట్ మాంగనీ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. తన తొలి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో తలపడిన భారత్ ఘన విజయం సాధించిన పక్షంలో అదే ఫలితాన్ని అంతిమ సమరంలో కూడా పునరావృతం చేయాలని భావిస్తోంది. ఇప్పటికే మూడుసార్లు ట్రోఫీని ముద్దాడి గత టోర్నీలో చివరి మెట్టుపై బోల్తా కొట్టిన యువ భారత జట్టు ఈసారి ఎలాగైనా కప్ కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షలోని భారత్ జట్టు తన జైత్రయాత్రను ఫైనల్లో కూడా కొనసాగించి కప్‌ను సొంతం చేసుకునేందుకు కసరత్తులు చేస్తోంది. 2000లో మొహ్మద్ కైఫ్ నేతృత్వంలోని భారత్ జట్టు.. తొలిసారి అండర్-19 వరల్డ్ కప్‌ను గెలవగా, 2008లో విరాట్ కోహ్లి సారథ్యంలోని యువ టీమిండియా రెండోసారి కప్ సాధించింది. ఆపై 2012లో ఉన్ముక్త్ చంద్ కెప్టెన్సీలో భారత్ మరోమారు వరల్డ్‌కప్‌ను అందుకుంది.

అయితే అండర్-19 వరల్డ్ కప్ చరిత్రలో అత్యధిక కప్‌లు గెలిచిన ఘనత భారత్-ఆసీస్‌లది. ఈ రెండు జట్లు తలో మూడుసార్లు వరల్డ్ కప్ గెలిచి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాయి. ఫలితంగా రేపటి మ్యాచ్‌లో ఏ జట్టు గెలిచిన కొత్త చరిత్ర లిఖిస్తుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఇరు జట్లు బలంగా ఉండటంతో మెగా పోరు రసవత్తరంగా సాగే అవకాశం ఉంది. భారత బ్యాటింగ్ విభాగంలో కెప్టెన్ పృథ్వీషాతో పాటు ఓపెనర్ శుబ్‌మాన్ గిల్‌లు మంచి ఫామ్‌లో ఉన్నారు. మరొకవైపు మన్‌జోత్ కర్లా, అభిషేక్ శర్మలు కూడా బ్యాటింగ్‌లో సత్తా చాటుతున్నారు. ఇక భారత బౌలింగ్ విభాగంలో శివం మావి,కమలేష్ నాగర్‌కోటిలు తమ పేస్ బౌలింగ్‌తో దుమ్మురేపుతున్నారు. ఇక స్పిన్ విభాగంలో అనుకుల్ రాయ్ జట్టు అవసరానికి తగ్గట్టు బౌలింగ్ చేస్తూ విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ క్రమంలోనే భారత జట్టే టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంది. మరి భారత యువ జట్టు వరల్డ్ కప్ గెలిచి కొత్త చరిత్ర సృష్టిస్తుందో లేదో చూడాలి.

# కుదేలవుతున్న స్టాక్‌మార్కెట్లు




ముంబయి: దేశీయ మార్కెట్లపై బడ్జెట్ ప్రభావం తీవ్రంగా పడింది. దీర్ఘకాలిక మూలధన లాభంపై 10శాతం పన్ను విధించడం పట్ల మదుపర్లు అసంతృప్తిగా ఉన్నారు. దీంతో లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలు కూడా బలహీనంగా ఉండటం మార్కెట్ సెంటమెంట్‌ను బాగా దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్లు భారీగా పతనమవుతున్నాయి. కొద్ది గంటల్లోనే మదుపర్ల సంపద కోట్లలో ఆవిరైంది. బడ్జెట్ ముందు వరుస లాభాలతో రికార్డులు కురిపించిన సూచీలు.. బడ్జెట్ మరుసటి రోజే కుప్పకూలిపోయాయి. సెన్సెక్స్ దాదాపు 600 వరకు నష్టాల్లో ఉండగా.. నిఫ్టీ 11వేల మైలురాయిని కోల్పోయింది. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 592 పాయింట్ల నష్టంతో 35,315 వద్ద, నిఫ్టీ 182 పాయింట్లు పడిపోయి 10,835 వద్ద ట్రేడ్ అవుతున్నాయి.




### రాజాం అభివృద్ధే నా లక్ష్యం

# పంచాయితీ కమిషనర్‌గా బివి రమణ



రాజాం : రాజాం నగర పంచాయితీ కమిషనర్‌గా బి. వెంకట రమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలోనూ రాజాం నగర పంచాయితీ కమిషనర్‌గా 2006 మే 30వ తేదీ నుంచి 2008 జూలై 23వ తేదీ వరకు పని చేసిన అనుభవం ఉండడంతో రాజాం అభివృద్ధికి కీలక దశలో ఆయన కమిషనర్‌గా రావడం నగర పంచాయితీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజాం నగర పంచాయితీలో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా కృషి చేస్తానని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ రమణ అన్నారు. రోడ్ల విస్తరణకు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయనున్నామన్నారు. గత అనుభవంతో రాజాం పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సహాయ సహకారాలతో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చక్కగా జరిగేలా సిబ్బంది సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. వీధిదీపాలు, రోడ్లు, కాలువల సమస్యలను ఎప్పటికప్పుడు స్వీయపర్యవేక్షణలో పరిష్కరిస్తామని తెలిపారు.

# నగరంలో బ్రాహ్మణి




నగరంలోని ఏయూ ప్లాటినమ్ జూబ్లీ సమావేశ మందిరంలో జరిగిన ఉమెన్ ఎంటర్‌ప్రైనరీషిప్ అండ్ బోర్డ్ రూమ్ డైవర్సిటీ సదస్సులో పాల్గొని మహిళా ఎంపవర్‌మెంట్‌పై సుదీర్ఘ ప్రసంగం చేసి పలువురి ప్రసంశలు అందుకున్న రాష్ట్ర మంత్రి లోకేష్ భార్య నారా బ్రాహ్మణి. సమావేశంలో పాల్గొన్న జేసీ సృజన, ఏయూ వీసీ ప్రొ. నాగేశ్వరరావు, తదితరులు



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# వాసుపల్లి జన్మదినం సందర్భంగా చీరలుపంపిణీ



విశాఖపట్నం: తెలుగుదేశంపార్టీ విశాఖ అర్బన్ జిల్లా అధ్యక్షుడు, విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. 104 ఏరియాలో గల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, శ్రేయోభిలాషులు 26వ వార్డు బుచ్చ రామురెడ్డి, గోడి నర్సింహాచారి, అల్లూరి సత్యనారాయణరెడ్డి, అబ్దుల్ చినరెహమాన్, పోలీసు బ్యారెక్స్ ఫుట్‌పాత్ క్లాత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వడ్డాది శివప్రసాద్, భాస్కరరావు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కటింగ్ చేయించి గజమాలలతో ఎమ్మెల్యేను



సత్కరించుకుని వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మెడికల్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందమంది విద్యార్థులు రక్తదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాసేవకు తన జీవితం అంకితమని, నిరంతరం ప్రజల శ్రేయస్సుకు టీడీపీ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు చేరే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. తన కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సేవకే ఈ జీవితం అంకితం

## ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం: సెవెన్‌హిల్స్ ఆసుపత్రి వద్ద రామ్‌నగర్‌లో పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వాసుపల్లి జన్మదినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాసేవకే ఈ జీవితం అంకితమని అందుకే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా భారీ సేవాక కార్యక్రమాలు చేపట్టారు. వాడవాడలా రక్తదానాలు, అన్నదానాలు, వస్త్రదానాలు చేశారు. పండ్లు, దుప్పట్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గణబాబు, బండారు సత్యనారాయణ, పల్లా శ్రీనివాస్, పంచకర్ల రమేష్‌బాబులు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వైజాగ్ డిఫెన్స్ అకాడమీకి చెందిన 500మంది విద్యార్థులు రక్తదానం చేశారు. 1000 పేద కుటుంబాలకు ఎమ్మెల్యే సతీమణి ఉషారాణి బియ్యం పంపిణీ చేశారు. జెర్రిపోతుల ప్రసాద్, బాపూ ఆనంద్, రామానంద్, అర్బన్ టీడీపీ కార్యాలయంలో జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.

# పోర్టు పాఠశాలలో గీతం ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ (జాతాయి సేవాపథకం)వలంటీర్ల ఆద్వర్యంలో స్థానిక కోట వీదలోని పోర్టు ప్రాధిమిక పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక శిభిరాన్ని నిర్వహించారు.గీతం ఇనస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మిప్రసాద్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు.గీతం ఇంజనీరింగ్ విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నడం అభినందనీయమన్నారు.కాగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాఠశాలలోని బాలబాలకలకు ల్యాప్‌టాప్‌ల ద్వారా కంప్యూటర్ ఆధారిత తరగతులు నిర్వహించారు. పాఠశాల గాడలకు రంగులు వేసి పర్యావరణ సంభందమైన నినాదాలను రాశారు.కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ విరేశ్వర స్వామి, ప్రోగ్రమ్ ఆఫీసర్ డాక్టర్ జి. శ్రీనివాసరావు, ఎస్.ఆమర్‌నాథ్, పాఠశాల ప్రధానోపాద్యాయులు పి.సత్యానారాయణ, వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యోగా టీచర్ హత్య కేసును చేధించిన పోలీసులు....

**- కుమారుడు ఎదుగుదలకు అడ్డంగా ఉన్నాడనే హత్యకు పాల్పడ్డ కిలపర్తి ...**
**- కిలపర్తి కుమారుడు ఈశ్వరావు తో కలిపి పొలమర శెట్టి ని మట్టు పెట్టేందుకు ప్లాన్..**
**- పొలమర శెట్టి ని హత్య చేసేందుకు లక్ష ఏభై వేల ఒప్పందం కుదుర్చుకున్న దండుపాళ్యం బ్యాచ్ ..**
**- డబ్బులు చెల్లించడంలో ఆలస్యం చెయడంతో కిలపర్తి పై హత్య యత్నం ...**
**- హత్య కేసు వివరాలు వెల్లడించిన పశ్చిమ జోన్ ఎ.సి.పి. లంక అర్జున్ ...**



కంచరపాలెం క్రైమ్ : ఇటివలే సంచలనం సృష్టించిన యోగా టీచర్ హత్య కేసు ను పోలీ సులు చేధించారు. తన కుమారుడు ఎదుగు దలకు అడ్డంగా ఉన్నాడనే పాలమర శెట్టి వెంకట రమణ ను కిలపర్తి వెంకట రమణ వియత్నం లో ఉన్న తనకుమారుడు ఈశ్వర్ రావు పథకం ప్రకారం హత్య చేయించారని పశ్చిమ జోన్ ఎ .సి.పి. లంక అర్జున్ తెలిపారు. హత్యకు సంబందించి మొత్తం ఎనిమిది నిందితులని గుర్తించడం జరిగిందన్నారు. అందులో ఐదు గురిని శుక్రవారం పోలీసు లు మీడియా ముందు ప్రవేశ పెట్టారు. హత్య కేసుకు సంబందించి ఆయన వివరాలు వెల్లడించారు. మర్రి పాలెం వుడా లేఔట్ వద్ద నివాసముంటున్న పొలమర శెట్టి వెంకట వృతి రిత్యా యోగా టీచర్ గా బార్య పద్మావతి క్లాసికల్ డాన్సర్ గ కొంత మంది పిల్లలకు తర్ఫీదు ఇచ్చేవారు. కొంత కాలానికి పరిచయస్థుడైన కిలపర్తి వెంకట రమణ కుమారుడు ఈశ్వరావు వియత్నం లో యోగా, క్లాసికల్ డ్యాన్స్ కు మంచి డిమాండ్ వుందని చెప్పి పాలమర శెట్టి అతడి బార్య పద్మావతిని వియత్నం కు తీసుకు వెళ్ళి అక్కడ యోగా స్కూల్ ప్రారంబించారు . అయితే వియత్నం లో యోగా టీచర్ గా మంచి గుర్తింపు పొందిన పొలమర శెట్టి ని ఎలాగైనా వియత్నం నుండి పంపించాలని కిలపర్తి కుమారుడు ఈశ్వర్ రావు ప్లాన్ వెసాడు . అయితే కొంత కాలానికి తల్లి మృతి చెందడంతో పొలమర శెట్టి స్వదేశానికి చేరుకున్నాడు. ఇదే అదునుగా బావించి పొలమర శెట్టి శాశ్వతంగా వియత్నం రాకుండా చుడాలని తండ్రి కిలపర్తికి సూచించాడు . దింతో కిలపర్తి వెంకటరమణ పొలమర శెట్టి పై ఇద్దరి మహిళలసహ్యంతో గొపాలపట్నం పోలీస్ స్టేషన్ చీటింగ్ కేసు పెట్టి పొలమర శెట్టి పాస్ పోర్ట్ సీజ్ చేయించాడు. అలాగే గత ఏడాది నవంబర్ నెలలో పొలమర శెట్టి అసభ్యకర మెసేజ్ లతో తన బార్యను వేధిస్తున్నాడని కిలపర్తి మరో సారి 5 వ పట్నం పోలీస్ స్టేషన్ పిర్యాదు చేసాడు . ఇదిలా వుండగా పొలమర శెట్టి కోర్టు నుండి

తన పాస్ పోర్ట్ రిలీజింగ్ ఆర్డర్ తెచ్చుకున్న విశయం తెలుసుకున్న కిలపర్తి పొలమర శెట్టి ని ఎలాగైన హతమార్చాలని అనుకున్నాడు . పొలమర శెట్టి తో రాజీ కుదుర్చు కునే నెపంతో సన్నిహితంగా వుంటునట్లుగా నటించాడు . ఈలోగా బర్మ క్యాంప్ ప్రాంతానికి చెందిన గొర్లె అజైకుమార్ అనేవ్యక్తితో పొలమర శెట్టిను హతమార్చడానికి కిలపర్తి లక్ష ఏబై వేలకు ఒపందం కుదుర్చుకున్నాడు . ఈమేరకు గొర్లె అజైకుమార్ తన స్నేహితులు కళ్యాణ్, ధనంజయరావు, వైకుంఠరావు, రమేష్ , అనిల్ కుమార్, ప్రసాద్ హత్యకు పథకం వేశారు. అందులో బాగంగా శుక్రవారం రాత్రి ఒక కారులో వచ్చిన నిందితులు సమీప ప్రాంతంలో కాపు కాసి ఉన్నారు. ఈలోపు మాట్లాడే పనివుందని రోడ్డు మీదకు రావాలని పొలమర శెట్టి కి కిలపర్తి

ఫోన్ చెయడంతో పొలమర శెట్టి రోడ్డు మీదకు వచ్చాడు . అప్పటికే అక్కడ కాపుకాచి ఉన్న నిందితులు తమ వెంట తెచుకున్న ద్విచక్ర సేఫ్టీ గార్డ్ లతో పొలమర శెట్టి తపపై విచక్షణ రహితంగా కొట్టడంతో పొలమర శెట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇదిలాఉండగా పొలమర శెట్టి ని హత్యచేసిన చేసిన తర్వాత ఇస్తానన్న డబ్బులు ఇవ్వకపోవడంతో కిలపర్తిని బర్మ క్యాంప్ ప్రాంతానికి పిలిపించి కిలపర్తిని అతమార్చేందుకు చూసినట్లుగా తమ దర్యాప్తులో తేలిందన్నారు.

హత్య కేసులో ప్రధాన నిందితుడు కిలపర్తి వెంకట రమణ ప్రస్తుతం కేజి హెచ్ లో చికిత్స పొందుతున్నాడని మరో నిందితుడు రమేష్ పరారీలో వుండగా హత్యకు కారకుడైన కిలపర్తి కుమారుడు ఈశ్వరావు వియాత్నం లో వున్నాడని త్వరలో వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తామని పోలీసులు తెలిపారు. కేసు ప్రతిభ కనబరిచిన ఎయిర్ పోర్ట్ సి.ఐ .మళ్ల శేషు, కంచరపాలెం సి.ఐ చంద్రశేఖర్ ను ఈసందర్భంగా ఎ.సి.పి అబినందించారు.

ఈ సమావేశంలో ఎస్ఐలు నరసింగరాజు , సూర్యనారాయణ, సురెష్ ,జే. సంతొష్ సిబ్బంది పాల్గొన్నారు.

### బాల కార్మిక వ్యవస్థ నిరోధక కమిటీని త్వరిత గతిన ఏర్పాటు చేయాలి



విశాఖపట్నంః ఇటీవల విశాఖపట్నం జిల్లాలో సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఎ) నిర్వహించిన సర్వేలో 8667 మంది లెక్క తేలిన నేపథ్యంలో వీరిని విద్యా హక్కు చట్టం ప్రకారం సమీప పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌కు శుక్రవారం కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని సమర్పిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైట్ టు ఎడ్యుకేషన్ ఫోరం, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, బాలల హక్కుల వేదిక సభ్యులు.

# 8కోట్లు నిధులతో అసకపల్లి-ముషిడివాడరోడ్డు శంకుస్థాపన

## పెందుర్తి ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు



**సబ్బవరం టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతున్న బండారు అప్పలనాయుడు**

సబ్బవరం: మండలంలోని అసకపల్లి నుండి ముషిడివాడకు వెళ్ళే రోడ్డుకు 8కోట్లు రూపాయల నిధులతో ఈనెల 4వతేదీన ఎమ్మెల్యే బండారు శంకుస్థాపన చేస్తారని పెందుర్తి ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్టీఆర్ సుజల ప్రవంతి పథకం 3.64 లక్షల నిధులతో మినరల్ ప్లాంట్ అసకపల్లిలో నీటి సరఫరా కొరకు నీటి శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనికి సంబంధించిన శిలాఫలకాన్ని పైడివాడ గ్రామంలో ఈనెల 4న ఎమ్మెల్యే బండారు ఆవిష్కరణ చేస్తారని తెలిపారు. సబ్బవరం మండలం ప్రజలకు 3.64 లక్షల రూపాయలు నిధులతో శుద్ధి నీటిసరఫరాకు శ్రీకారం చుట్టిన పంచాయితీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్‌కు పార్టీ తరపున మండలస్థాయి నాయకులు తరపున అభినందనలు తెలిపినట్లు తెలిపారు. దీనికి క్లస్టర్ మరియు స్టోన్ హబ్‌గా నామకరణం చేస్తారని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌పై మీ అభిప్రాయం ఏమిటని విలేకర్లను అడగగా ఆశించినంత లేదని మిశ్రమంగా వుందని అన్నారు. మన విశాఖకు రైల్వేజోన్ ఊసి ఎత్తకపోవడం విచాకరమని అన్నారు. జగన్ పాదయాత్ర ఒక పాదయాత్రేనా అని ఎద్దేవా చేశారు. ప్రతి శుక్రవారం పాదయాత్రను నిలిపివేసి మరో రెండు రోజులు నడుంనొప్పి అని బెడ్ మీద పడుకోవడం ఇది పాదయాత్రేనా అని ప్రశ్నించారు.

జగన్ పార్లమెంట్ సభ్యుడిగా వుండి గతంలో ఏనాడు అయిన పార్లమెంట్‌లో మన రాష్ట్రం గురంచి గళం వినిపించారా అని ప్రశ్నించారు. కేంద్రం సహకరించకపోయిన మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మి నాయుడు, గవర అప్పారావు, మాజీ ఆర్ఇసిఎస్ ఛైర్మన్ కొటాన అప్పారావు, గండి దేముడు, దొడ్డి ప్రకాష్, పిబివిఎస్ఎన్ బుచ్చిరాజు, బొండా సత్యారావు, మెపాడ గంగరాజు, తమరాన బంగారునాయుడు, వడిశల రమేష్, మడ్డు సూర్యనారాయణ, పల్ల తాతారావు, రేసపూడి రమణ, కె.గడ్డిప్పా మరియు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 16నుంచి అందుబాటులోకి ఆన్‌లైన్ సేవలు

## -లాంఛనంగా ప్రారంభించిన ఛైర్మన్ మలసాల రమణరావు



**మాట్లాడుతున్న రమణరావు**

అనకాపల్లి: ఈ నెల 16నుంచి ఆర్ఈసియస్ వినియోగ దారులకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉంటాయని ఛైర్మన్ మలసాల రమణరావు తెలిపారు. శుక్రవారం సంస్థ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఇప్పటి వరకు సంస్థ వినియోదారులు కరెంటు బిల్లులు బిల్లు కలెక్టర్‌కు చెల్లించే వారని అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా వినియోగదారులకు సులువైన పద్ధతిలో బిల్లులు చెల్లించే విధంగా ఆన్‌లైన్ సేవలు ప్రారంభిస్తున్నామని తెలిపారు. సంస్థ పరిదిలో ఐదు మండలాలు, జివిఎంసీ పరిధిలో కొంత భాగం ఉందని దీన్ని పరిధిలో ఒక లక్ష 54వేల మంది వినియోదాలు ఉన్నారని నెలకు ఆరుకోట్లు ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ ఆదాయాన్ని తన పదవీ కాలం సమయంలో 7కోట్లకు తీసుకువెళ్ళతానన్ని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయానికి 7 గంటలు విద్యుత్ సరఫరా చేస్తు న్నామని దాని 24 గంటలు సరఫరా చేయడానికి ప్రభుత్వం, ఎపి ఈపిడిసిఎల్ అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాలుగు వందల మోటార్లుకు తక్కువ ఖర్చుతో సబ్సిడిపై కనెక్షన్‌లు ఇవ్వడానికి భవిష్యత్తులో మరిన్ని కనెక్షన్లు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. దేశంలోనే వినియోగ దారులకు మెరుగైన సేవలు అందిస్తున్న ఘనత ఆర్ఈసియస్‌కే దక్కుతుందని అన్నారు. అయితే కొంతమంది నాపై వ్యతిరేకతతో, సంస్థపై వ్యతిరేకతతో తప్పులు ఆరోపణలు చేస్తున్నారని దీన్ని వలన సంస్థ ప్రతిష్ఠ దెబ్బతింటుందని అన్నారు. సంస్థను ఏపిఈపిడిసిఎల్‌లో కలపాలని కొంతమంది స్వార్ధపరులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు.ఎపిఈపిడిసిఎల్ కంటే మెరుగైన సేవలు అందిస్తూ ఎన్టీఆర్ కరుణాతరంగిణి ద్వారా వినియోగ దారులకు ఐదు వేలు ఏ సంస్థలో లేని విధంగా ఇవ్వడం జరుగు తుందని అన్నారు. వినియోదారుల పిల్లలకు విద్యాఅవకాశాలు కల్పిస్తున్న సొసైటిపై తప్పులు ఆరోపణలు చేయడం మానుకొని సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. శాశ్వత, ఒప్పంద కార్మికులకు నెలకు జీతాలు రెండుకోట్ల వరకు ఖర్చు అవుతుందని అన్నారు. కాగా 250మంది ఒప్పంద కార్మికులు ఉన్నారని వారిని శాశ్వత కార్మికులుగా తీసుకోవడానికి సంస్థపై సుమారు నెలకు కోటి రూపాయలు ఆదనపు భారం పడుతుందని వీరిని రెగ్యులర్ చేయడానికి సంస్థపై భారం లేకుండా సంస్థ ఆదాయం ఏ విధంగా పెంచాలో అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామని అన్నారు. విలేకరుల సమావేశంలో సంస్థ ఎండి డి.శ్రీనివాసరాజు, ప్రాజెక్టు ఇంజనీర్ ప్రసాద్,ఏవో జానకిరామ్, జెడ్పిటీసి మలసాల ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఆరోగ్య & కుటుంబ
సంక్షేమ మంత్రిత్వ శాఖ
**భారత ప్రభుత్వము**

**జాగ్రత్త**

**"ఆక్సిటోసిన్" అనధికారిక వాడకం చట్ట విరుద్ధం**

**అది అమ్మకందారుడు మరియు కొనుగోలుదారుడు ఇరువురిని జైలు పాలు చేస్తుంది.**

ఈ డ్రగ్ దుర్వినియోగము మానవ ఆరోగ్యంపై దుష్ప్రభావం చేస్తుంది జంతువులపై
"ఆక్సిటోసిన్" అనధికార వాడకం ఒక క్రూర చర్య

- "ఆక్సిటోసిన్" డ్రగ్స్ & కాస్మోటిక్స్ చట్టం, 1940 క్రింద ఒక షెడ్యూల్ "హెచ్" డ్రగ్ కావున అది నమోదిత వెటర్నరీ లేదా మెడికల్ ప్రాక్టీషనర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే అమ్మరాదు/కొనరాదు
- ఇంజెక్షన్ లేదా ఇతర విధానంలో "ఆక్సిటోసిన్" కేవలం చికిత్స కొరకు మాత్రమే వాడవలెను.
- అనుసరానుగుణంగా, "ఆక్సిటోసిన్" ప్రయోగం జంతువులు లేదా మనుషులపై రిజిష్టరు కాబడిన వెటర్నరీ ప్రాక్టీషనర్ లేదా మెడికల్ ప్రాక్టీషనర్ పర్యవేక్షణలో మాత్రమే అనుమతించబడును.
- ఆక్సిటోసిన్ ఎన్నడూ జంతువుల (ఆవులు/బర్రెలు, తదితరములు) నుంచి పాలు తీసేందుకు ఉద్దేశించినది కాదు.
- "ఆక్సిటోసిన్" దుర్వినియోగంతో జంతువుల నుంచి తీయబడిన పాల వాడకం ఆరోగ్యానికి హానికం.
- కావున పాలు తీసేందుకు జంతువులపై "ఆక్సిటోసిన్" ప్రయోగము అనుమతించబడదు.
- ఫీడ్‌బ్యాక్/ఫిర్యాదులు dci@nic.in ద్వారా లేదా సిడిఎస్‌సిఓ వెబ్‌సైట్ అనగా www.cdsco.nic.in లో లభించు ఫీడ్‌బ్యాక్ లింక్ ద్వారా పంపగలరు.

davp 17135/11/0004/1718

www.mohfw.nic.in
www.pmindia.gov.in
www.mygov.in